


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 31 ఆగస్టు 2025 15 పేజీలు





# కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జి ఎవరూ?



- కార్పొరేషన్ ఎన్నికల ముందు సందిగ్ధావస్థ
- అధిష్టానం నిర్ణయం ఎప్పుడో? కార్యకర్తలలో ఆత్రుత
- ఇంచార్జిని నియమిస్తారా.. కమిటీ వేస్తారా..??
- నేతల మధ్య సఖ్యత లేమి పార్టీకి అడ్డంకి
- ప్రజా సమస్యల కంటే వర్గపోరాటమే ఎక్కువ



సూర్య కరీంనగర్ ప్రతినిధి

ముంచుకొస్తున్న కార్పొరేషన్ ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ కాంగ్రెస్‌లో అసెంబ్లీ ఇంచార్జి నియామకంపై తీవ్ర చర్చలు నడుస్తున్నాయి. ఇప్పటి వరకు స్పష్టమైన ఇంచార్జి లేకపోవడంతో నియోజకవర్గ అభివృద్ధి పనులు నిలకడగా సాగడంలేదు. అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పురుమళ్ళ శ్రీనివాస్ పోటీ చేశారు. తర్వాత జరిగిన పరిణామాల వల్ల అతనిని పార్టీ నుండి సస్పెండ్ చేశారు. నాటి నుండి నేటి వరకు కరీంనగర్ అసెంబ్లీకి ఇంచార్జి లేకపోవడం గమనార్హం. ఈ తరుణంలో అసెంబ్లీ ఇంచార్జిగా పలువురు సీనియర్ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు.



2లో

### వయోవృద్ధుల పోషణకు
## ట్రిబ్యునల్ ఉత్తర్వుల అమలును పర్యవేక్షించాలి

- వృద్ధులకు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో





### చిన్నారి వైద్యానికి
## కలెక్టర్ ఆర్థిక చేయూత

- క్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు 2లో

కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు

సూర్య రాజన్న సిరిసిల్ల

### రాజన్న ఆలయ ఈవోగా
## ఎల్ రమాదేవి బాధ్యతల స్వీకరణ

సూర్య వేములవాడ

శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో)గా ఎల్. రమాదేవి శనివారం బాధ్యతలు చేపట్టారు. రమాదేవి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వస్తి వచనాలతో వారిని (మిగతా 2లో)





# కాంగ్రెస్‌లో కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జి ఎవరూ?

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అధిష్టానం ఏం నిర్ణయిస్తుందో? ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ అధిష్టానం ఒక వ్యక్తికి బాధ్యతలు అప్పగిస్తుందా? లేకపోతే ఒక కమిటీ రూపంలో ఇంచార్జి బృందాన్ని ఏర్పాటు చేస్తుందా? అన్న ప్రశ్నపై కార్యకర్తలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు."అధిష్టానం త్వరగా నిర్ణయం తీసుకోకపోతే మేము మైదానంలో ఏకగ్రీవంగా పనిచేయలేం" అని ఒక సీనియర్ నాయకుడు వ్యాఖ్యానించారు.

**- నేతల మధ్య సఖ్యత లేకపోవడం**

కరీంనగర్ కాంగ్రెస్ నాయకుల మధ్య సఖ్యత లేకపోవడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఒక్కో నేత ఒక్కో దారిలో నడవడం, ఆందోళనల నిర్వహణలో చీలికలు స్పష్టమవుతున్నాయి. "మా నాయ కులు ఒక చోట చేరి మాట్లాడే పరిస్థితి లేకపోవడం వల్ల కార్యకర్తలు గందరగోళానికి గురవుతున్నారు" అని ఒక యువకార్యకర్త పేర్కొన్నారు.

**- ప్రజా సమస్యలు పరిష్కారం ఎలా?**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి చేయాల్సిన సమయంలో, కరీంనగర్ కాంగ్రెస్ నేతలలో తారతమ్యం ఉండటంతో కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ప్రజా సమస్యలపై గళం విప్పడం కంటే, నేతలు ఎవరి దారిలో వారే వెళ్లే పరిస్థితి నెలకొంది. "ప్రజా సమస్యలపై పోరాటం చేసే కంటే అంతర్గత వర్గపోరాటం ఎక్కువగా కనిపిస్తోంది" అని ఒక స్థానిక నాయకుడు విమర్శించారు.

**- "యమునా తీరే అన్నట్టు" కాంగ్రెస్ నేతల తీరు**

ఇంచార్జి లేకపోవడం, సఖ్యత లేమి, అధిష్టానం స్పష్టత లేకపోవడం..అన్ని కలిసిపడి కరీంనగర్ కాంగ్రెస్ కార్యకలాపాలు "యమునా తీరే అన్నట్టు" ఉన్నాయని పార్టీ వర్గాలు విమర్శిస్తున్నాయి."ఈ స్థితి కొనసాగితే రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీకి నష్టం తప్పదనే భయం మాలో ఉంది" అని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వయోవృద్ధుల పోషణకు ట్రిబ్యునల్ ఉత్తర్వుల అమలును పర్యవేక్షించాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం అనుసరించి ట్రిబ్యునల్ ఇస్తున్న ఉత్తర్వులను పాటిస్తున్నది లేనిది పర్యవేక్షించాలని, తద్వారా వృద్ధులు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. వయోవృద్ధులు, తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం 2007 అమలు తీరు, ట్రిబ్యునల్ ఉత్తర్వులు, అమలుపై వృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులు అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రుల బాగోగులు చూడడం లేదని, శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నారని బలవంతంగా ఆస్తి పత్రాల పై సంతకాలు చేయించుకుంటున్నారని రెవెన్యూ డివిజనల్ అధికారి ట్రిబ్యునల్ కు చాలా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. వాదోపవాదాల తర్వాత వయోవృద్ధులు, తల్లిదండ్రుల సంక్షేమానికి మెయింటెనెన్స్ సొమ్ము ఇవ్వాల్సిందిగా ట్రిబ్యునల్ ఉత్తర్వులు వెలువరిస్తుందని తెలిపారు. అయితే ఈ తీర్పులను ఒకటి రెండు నెలలు అమలు చేసి తరువాత బేఖాతరు చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. అందువల్ల తల్లిదండ్రులు వయోవృద్ధులు కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారాల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని తెలిపారు. వృద్ధుల ఇబ్బందులు తొలగించేందుకు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం, రెవిన్యూ, పోలీస్, సఖి కేంద్రాల నుంచి ఒక్కో అధికారి బృందంగా ఏర్పడి ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులు సక్రమంగా అమలు జరుగుతున్నది లేనిది క్షేత్రస్థాయిలో విచారించాలని అన్నారు. ఫిర్యాదు చేసిన వయోవృద్ధుల యోగక్షేమాలను ఈ బృందం పర్యవేక్షించి నివేదిక సమర్పించాలని అన్నారు. తద్వారా ఈ చట్టం పటిష్టంగా అమలు జరిగే అవకాశం ఉందని అన్నారు. అంతిమంగా అధికారులు వయోవృద్ధులకు న్యాయం చేయాలని తెలిపారు. అదేవిధంగా వయోవృద్ధుల కేసులకు సంబంధించి ఆర్డిఓ ఆధ్వర్యంలోని ట్రిబ్యునల్ లో ప్రతి శనివారం నిర్వహించే విచారణ సమయంలో ఒక పోలీస్ అధికారికి విధులు కేటాయించాలని సీపీకి సూచించారు. ట్రిబ్యునల్ జారీచేసిన విధంగా మెయింటెనెన్స్ సొమ్మును తల్లిదండ్రు లకు ఇవ్వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఈ ఆదేశాలపై వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపి గౌస్ ఆలం, రెవెన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీసీపీ వెంకటేశ్వర్, డీసీహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్, అడిషనల్ DRDO రవి కిరణ్, వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులు కేశవరెడ్డి, జనార్ధన్ రావు,రామేశం, రాధ పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**సూర్య, హుజురాబాద్**



ప్రధాని మోదీ మాతృమూర్తి పై అసభ్యకర భాష, దూషణలు చేసిన రాహుల్ గాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బీహార్ లో పాల్గొన్న సభా వేదికపై నుంచి ప్రధాని మోదీ మాతృమూర్తిని దూషిస్తూ, అసభ్యకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ కుసంస్కారానికి నిదర్శనమని అన్నారు. ప్రధాని మోదీ తల్లి గురించి అసభ్యకర వ్యాఖ్యలు, దూషణలతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాల స్థాయికి చేరుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న పనికి మాలిన రాజకీయాలను చూసి దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. మోదీ తల్లి పై రాహుల్ గాంధీ బీహార్ లో నిర్వహించిన సభా వేదికగా ప్రధాని మోదీ తల్లిపై దూషణలు తలెత్తినందున ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీ తల్లి పేదరికంలో నుంచి వచ్చిన విలువలు నేర్పారని, అందువల్లే మోదీ ప్రధాని స్థాయికి చేరుకున్నారన్నారు. ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతుందన్నారు. మోదీ తల్లిని దూషిస్తూ ఆ కాంగ్రెస్ నేతలు చేసిన అసభ్యకర భాషను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, నాయకులు గంగిశెట్టి రాజు, నల్ల సుమన్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, అంకతి వాసు, యాల సంజీవరెడ్డి, బొరగాల సారయ్య, మోతే తిరుపతి, కొలిపాక వెంకటేష్, కొడిమ్యాల పవన్, భాస్కర్ యాదవ్, దోరి ఐలయ్య, భీమోజు వెంకట్, క్యాస వెంకటేష్, వెంకటేశ్వర్లు, తాళ్లపెల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి కలెక్టర్ ఆర్థిక చేయూత

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

చిన్నారి వైద్యానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆర్థికంగా చేయూతను అందించారు. సిరిసిల్లలోని శివ నగర్‌కు చెందిన వేముల మధు దంపతులకు కవలలు కొడుకు, కూతురు జన్మించారు. అనారోగ్య సమస్యతో కూతురు ఆసుపత్రిలో మరణించగా,కొడుకు హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తమ కొడుకు వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని వేముల మధు కలెక్టర్ కు విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ చిన్నారి వైద్యానికి 50 వేల చెక్కును జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేశారు. చిన్నారి చికిత్సకు భరోసా ఇచ్చారు.

**- క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం**

సిరిసిల్ల పట్టణానికి చెందిన బోనాల వెంకటేష్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. తన వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు వెంకటేష్ విన్నవించారు. దీంతో స్పందించిన కలెక్టర్, బోనాల వెంకటేష్ వైద్యానికి 1,25,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. తమ బాధను అర్థం చేసుకొని ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు చిన్నారి, క్యాన్సర్ రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజన్న ఆలయ ఈవోగా ఎల్ రమాదేవి బాధ్యతల స్వీకరణ

(మొదటి పేజి తరువాయి)

స్వాగతించారు. కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సహాయ నిర్వాహక అధికారి జి. శ్రావణ్ కుమార్ స్వామివారి ప్రసాదం, చిత్రపటాన్ని శ్రీమతి రమాదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు జి శ్రీనివాస్ శర్మ, వెల్ది సంతోష్, వి వెంకట ప్రసాద్, ఎం రాజేందర్ (సీనియర్ అసిస్టెంట్), ఓ భాస్కర్, బొడుసు మహేష్, ఆలయ వేద పండితులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్‌పై అభ్యంతరాలు ఉంటే తెలపాలి

**- ఎంపిడివో సునీత**

**సూర్య, హుజురాబాద్**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ప్రచురించిన ఓటర్ లిస్ట్ పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని హుజురాబాద్ ఎంపిడివో తూర్పాటి సునీత అన్నారు. శనివారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయం లో ఆమె స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రాఫ్ట ఓటర్ లిస్ట్ పైన అభ్యంతరాలు ఉంటే రేపటిలోగా తెలపాలని అన్నారు. మండలంలో 196 పోలింగ్ బూత్ లు, 196 వార్డులు ఉన్నాయని ఆమె అన్నారు. ఎన్నికల సంఘం ప్రతి విషయాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించిందని, అందువల్లనే అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్న అధికారులకు ఫిర్యాదు ద్వారా తెలియజేయాలని, వాటిని పరిష్కరిస్తారని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిఓ సాగి సతీష్ కుమార్, సూపరిండెంట్ వేణు గోపాల్, రాజకీయ పక్షాల ప్రతినిధులు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, డిసిసి జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, డిఎస్పీ నాయకులు రామ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి సగర సంఘం నాయకుల పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని శ్రీరాము లపేట గ్రామానికి చెందిన కుర్మిండ్ల స్వామి గత కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. కాగా విషయం తెలుసుకున్న సగర సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, ములుగు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొడిపాక రవి సగర, కురిమిండ్ల మహేందర్ సగర, కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ గ్రామస్తులతో కలిసి మృతుడి కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటం వద్ద నివాళులు అర్పించి స్వామి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే శ్రీరాములపేట గ్రామ సగర కుల బంధువులు రూ. 14 వేలను మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేశారు. కాగా శ్రీరామపేట గ్రామ సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి రాజేందర్ సగర, ప్రధాన కార్యదర్శి కురిమిండ్ల మల్లయ్య సగర, నాయకులు కురిమిండ్ల సుఖేష్ సగర తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
ఆదివారం 31 ఆగస్టు 2025



# స్పటిక లింగ శోభితం – విఘ్న వినాయకం

## - రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొలువుదీరిన వినూత్న వినాయకుడు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

స్పటిక లింగాలతో శోభాయమానంగా అలంకరించబడి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భక్తులకు దర్శనమిస్తున్నాడు విఘ్న వినాయకుడు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొలువుదీరిన వినూత్న వినాయకుని ప్రతిమ అందర్నీ ఆకర్షిస్తోంది. సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేట మార్గం ఫంక్షన్ హాల్ సమీపంలో రామ్ లాల్ మండప్ ఆధ్వర్యంలో ఈ వినాయకుని ప్రతిష్టించారు. హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగలలో ఒకటైన వినాయక నవరాత్రి ఉత్సవాలను గత 17 సంవత్సరాలుగా రామ్ లాల్ మండప్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ప్రత్యేక రీతిలో పర్యావరణానికి హాని కలిగించకుండా ఏర్పాటుచేసిన విగ్రహాలతో వినాయక ఉత్సవాలు నిర్వహిస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. అదే కోవలో ఈ సంవత్సరం కూడా పదివేల నూట పదహారు



స్పటిక లింగాలతో అలంకరించిన వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారు. పర్యావరణహితంగా ఎలాంటి రసాయనాలు వాడకుండా బంక మట్టి, కర్రలు, గడ్డి లాంటి పర్యావరణహిత పదార్థాలతో తయారుచేసిన వినాయకుని ప్రతిమకు స్పటిక లింగాలను అద్ది శోభాయమానంగా తయారు చేశారు. గత సంవత్సరం కూడా రుద్రాక్షలతో అలంకరించిన విగ్రహాన్ని ప్రతిష్టించి భక్తుల మన్ననలు అందుకున్నారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చిలువేరి మారుతి ప్రతి సంవత్సరం రామ్లాల్ మండప్ నిర్వాహకులకు వినాయక విగ్రహాన్ని అందజేస్తున్నారు. హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకునే వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించే విగ్రహాలను పర్యావరణహితంగా తయారు చేయించడం ఆనందంగా ఉందని ఆయన వెల్లడించారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా మహారాష్ట్ర బార్డర్ లో కలకత్తాకు చెందిన కళాకారులతో ఈ వినాయక విగ్రహాన్ని రూపొందించారు. సుమారు రెండు లక్షల వ్యయంతో రూపొందించిన ఈ వినాయక విగ్రహం కోసం ప్రత్యేకంగా పదివేల నూట పదహారు స్పటిక లింగాలను తెప్పించారు. నవరాత్రులు పూజలు అందుకున్న తర్వాత నిమజ్జనం రోజు విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి,అలంకరించిన స్పటిక లింగాలను భక్తులకు అందజేస్తామని రామ్లాల్ మండపం నిర్వహకుడు అనంతుల అఖిల్ వెల్లడించారు. కాగా తండ్రి శివయ్య రూపమైన స్పటిక లింగాలను అమర్చిన ఈ బొజ్జ గణపయ్యను వీక్షించడానికి పట్టణ నలుమూలల ప్రజలు, భక్తులు బారులు తీరుతున్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**

**సూర్య గంభీరావుపేట**



భారీ వర్షాలకు ఎగువ మానేరు ఉప్పొంగి ప్రవహించడంతో మానేరు నది పరివాహక ప్రాంతలలో వరి పంట పూర్తిగా దెబ్బతిందని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని మానేరు వాగు పరివాహక ప్రాంతంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి కొట్టుకుపోయిన పంట పొలాలను రెడ్డబోయిన గోపి పరిశీలించారు. అకాల వర్ష బీభత్సానికి పొలాలు మొత్తం కొట్టుకుపోయాయని, పొలంలో భారీగా ఇసుక మేటలు పెట్టాయని, గట్లకు గండి పడటంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. కొన్నిచోట్ల పంట పొలాలు నీట మునిగాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులచే పంట నష్టం వివరాలు నమోదు చేసి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచి ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం శోచనీయమని, ఎమ్మెల్యేగా ఉండి ప్రజల జీతం తీసుకుంటూ ఈ ప్రాంత ప్రజల కోసం మాట్లాడకపోవడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శిలు తొట్ల మల్లేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, నాయకులు గంట అశోక్, కృష్ణకాంత్ యాదవ్, డాక్టర్ సత్యనారాయణ, వాజీద్ హుస్సేన్,రాజు గౌడ్, నాగరాజ్ గౌడ్, రవీందర్, రైతులు చెంద్రయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి బిఆర్ఎస్ శ్రేణుల ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ మూల వాగు వద్ద గంగమ్మ తల్లికి బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాలకు మూల వాగులో నీరు పరవళ్లు తొక్కడం సంతోష దాయకం అన్నారు. గంగమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం మూలవాగు ప్రవహించినప్పుడు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. గంగమ్మ తల్లికి పూలు, పండ్లు, చీర సారెగా అందజేసి పసుపు కుంకుమ నీళ్లలో కలిపి అమ్మవారిని ఆశీర్వదించమని కోరుకున్నారు. ఈ సందర్భంగా జీవకోటికి ప్రాణాధారం నీరే కాబాట్ట ఆటూ రైతాంగానికి పంటలు సంవృద్ధిగా పండాలనీ, ప్రజలంతా సంతోషంగా వీరజిల్లాలని నాయకులు ఆన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,నిమ్మశెట్టి విజయ్, రామతీర్థపు రాజు, సిరిగిరి చందు,నరాల శేఖర్,జోగిని శంకర్,ముద్రకోళ వెంకన్న,కందుల క్రాంతికుమార్,కోండ కనకయ్య,నాయకులు నరాల దేవేందర్,ప్రసాద్ రావు,మంతె సందీప్,వాసాల శ్రీనివాస్,ఉమర్,మ్యాకల శ్రీనివాస్, రాకేష్, పందుల శ్రీనివాస్, గోపు మధు, గుడిసె దేవరాజు, కృపాల్, హరిష్ గౌడ్, సాయి, బోల్లం దేవరాజ్, ఎండి వకిల్ తదితరులు పాల్గొన్నారు.



## పౌర హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**- ఆర్ఐ శ్యామ్**

**సూర్య రుద్రంగి**



పౌర హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ శ్యామ్ అన్నారు. పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని రుద్రంగి మండలం వీరునితండా గ్రామ పంచాయితీలో ఆర్ఎస్ఐ శ్యామ్ ఆధ్వర్యంలో శనివారం అధికారులు గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారము పౌరహక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగిందని, భారత రాజ్యాంగం ప్రజలందరికి సమానమైన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. పౌర హక్కులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. కులం పేరుతో దూషించవద్దని, ఎవరైనా కులవివక్ష పాటించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ గంగారాజం, నాయకులు గుగులోత్ మోహన్ కార్యదర్శి, పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**సూర్య బోయినపల్లి**



మండలంలోని తడగొండ గ్రామానికి చెందిన బోయినపల్లి జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థి కట్ట కరుణాకర్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఏడువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు అతికం రాజశేఖర్, కట్ట నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా  నెలకొల్పిన గణేష్ మండపం వద్ద శనివారం రోజున మహిళలు గణేశునికికుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి ఆయాచిత్తుల శ్రావణ్ కుమార్ మొదట నవగ్రహాల పూజ అనంతరం గణేశుని అష్టోత్తర నామాలు పటించగా గ్రామానికి చెందిన 40 మంది మహిళలు కుంకుమ అక్షంత పూజలు స్వామి వారికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పిట్టల నిఖిల్, కోన రుత్విక్, చింతం మనీ, లక్కర్స్ వినయ్, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గణేష్ మండపం వద్ద అన్నదానం

**సూర్యవేములవాడ**



వేములవాడ పట్ట ణంలో గత కొన్ని సంవత్సరాల నుం డి తెలంగాణ చౌక్ లో ఏర్పాటు చేస్తు న్న గణేషునీ మం డపం వద్ద మూడవరోజు బిఆర్ఎస్ పట్టణ పార్టి ఆధ్వర్యంలో ఆన్న ప్రసా దం భక్తులకు కొనసాగించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయ కులు ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఆ వినాయకుడు ఆశిస్సులు పేద ప్రజల వర్గాలకు ఉండాలనీ,ఆధ్యాత్మిక భావనతో పూజలు నిర్వహించి ప్రతి రోజు పూజలు జరుపుతూ ఆందరూ బాగుండాలని కోరుకున్నామని మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్,సిరిగిరి చందు,నరాల దేవేందర్,నాయకులు మంతె సందీప్ మహేందర్ యాదవ్, దేవరాజ్, గోపు మధు, మారం మహేశ్ బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం...

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య గంభీరావుపేట**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేష్ బీజేపీ నాయకులు దగ్ధం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, మహిళలను గౌరవించకుండా మాట్లాడడం సరికాదని ఇలాంటి వాక్యాలు పునరావృతమైతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు తోట్ల మల్లేష్ యాదవ్,విగ్నేష్ గౌడ్, నాయకులు గంట అశోక్, వాజీదు హుస్సేన్, రవీందర్, ఫూల్య నాయక్, బాలరాజు, నరేష్ పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య బోయినపల్లి**



మండల ఎస్సైగా రమాకాంత్ నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియజేశారు.ఎస్సై రమాకాంత్‌ను శాలువాతో సన్మానించి,రాజన్న ఆలయ లడ్డు ప్రసాదము అందజేశారు.యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు దయ్యాల రాజశేఖర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముదాం శ్రీనివాస్, నాయకులు తడగొండ రాజేష్,బోయిని హరీష్ పాల్గొన్నారు.

### వరద ప్రభావంతో...

# ధ్వంసమైన రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలి

### - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్యరాయికల్**

ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు రాయికల్ మండలం మూటపెల్లి గ్రామంలోని మూటపెల్లి - ఇటిక్యాల్, భూపతిపూర్ ఎక్స్ రోడ్డు-మూటపెల్లి, మూటపెల్లి-కొత్తపెట్, మూటపెల్లి-ఓడ్డెర కాలనీ రోడ్డముల వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో రోడ్లు ధ్వంసం అయ్యాయి.కాగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో స్థానిక నాయకులతో కలిసి వాటిని పరిశీలించారు. మూటపల్లి గ్రామం కున్న మూడు వైపుల రహదారులు మూసుకుపోవడంతో అత్యవసర వైద్య సేవలు అందాల్సివస్తే ఆదుకునేందుకు అధికా



రులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.లోతట్టు ప్రాంత రోడ్డు కల్వర్టుల ఎత్తు, విస్తారం పెంచి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తీసుకువచ్చారు.రోడ్ డ్యాములు ధ్వంసం కావడంతో సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి మరమ్మత్తు పనులు తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ సర్పంచ్‌లు బెక్కం తిరుపతి,మండ జల రమేష్, నాయకులు చింతలపల్లి గంగారెడ్డి, కొయ్యేడి మహిపాల్ రెడ్డి, ఏలేటి రాజేందర్ రెడ్డి, తిరుపతి, సురేష్, లక్ష్మణ్, సాగర్ గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బహ్రెయిన్‌లో వినాయక చవితి ఉత్సవాలు

**సూర్య కోరుట్ల టౌన్**

బహ్రెయిన్‌లో నాస్ లేబర్ క్యాంపులో వినాయక నవరాత్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీ విఘ్నేశ్వర గణనాథుడికి భక్తిశ్రద్ధలతో



ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి బప్పా మోరియా అంటూ ఆట పాటలతో భజనలు చేశారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన కుటుంబాలే కాకుండా, వివిధ రాష్ట్రాలకు చెందిన కుటుంబ వాసులు పాల్గొని, ఆట పాటలతో సంబురాల్లో పాల్గొన్నారు.ఈ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కుటుంబాల్లో సుఖశాంతులు వెల్లివిరిసేలా దీవించాలని గణనాథుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్, వెంకటేష్, రాజేందర్, సుమన్, కిరణ్ గౌడ్, రాజు, పోశెట్టి, రాకేశ్, చారి, సంతోష్, శ్రీకాంత్, శ్రీను హాజరైన వారిలో వున్నారు.

## సిపిఎం జిల్లా కన్వీనర్‌గా బచ్చల వినోద్

**సూర్య జగిత్యాల అర్బన్**



సిపిఎం జగిత్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా కేంద్రంలోని జగిత్యాల జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యురాలు ఇందూరి సులోచన అధ్యక్షతన శనివారం జరిగింది. ఈసమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లల బాలక్రిష్ణ మాట్లాడుతూ జిల్లాలో సిపిఎం పార్టీ నాయకత్వంలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం, కోరుట్లలో, జగిత్యాల పట్టణంలో గుడిసెలు వేసి వేలాది మంది నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సంవత్సరంపాటు ఉద్యమాలు చేశాం. రానున్న రోజుల్లో జిల్లా ప్రజానీకం సహకారంతో మళ్ళీ భూ పోరాటాలు నిర్వహిస్తుంది అన్నారు. రైతుల గిట్టుబాటు ధరల కోసం, కార్మిక సమస్యల పరిష్కారం కోసం, ఉపాధిహామీ సమస్యల పరిష్కారం కోసం, కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, కార్మిక, రైతు, కూలీలు, చిన్న వ్యాపారస్తుల, ఉద్యోగ, మహిళా, సామాజిక ఉద్యమాలకు అండగా నిలబడుతుంది, వారి కోసం పోరాడుతామని తెలిపారు. అనంతరం సిపిఎం జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా బచ్చల వినోద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బాలక్రిష్ణ తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, ఎం.ఎ.చౌదరి, నాయిని శారదా, కోమటి.చంద్రశేఖర్,మల్యాల సురేష్,మహిపాల్ నాయక్,బోర్ర శేఖర్ పాల్గొన్నారు.

### ఎంపీ మహువా చేసిన వ్యాఖ్యలపై

## భారత్ సురక్ష సమితి ఆగ్రహం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల కార్యాలయంలో శనివారం ప్రెస్ మీట్ నిర్వహిం




చారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షాపై మహువా మొయిత్రా చేసిన వ్యాక్యలు విద్వేషంతో విషం చిమ్మేలా ఉన్నాయి అనిమండిపడ్డారు. ఆమె వ్యాఖ్యలు ఏమాత్రం హుందాగా లేవన్నారు. మమతా బెనర్జీ టీఎంసీ నిర్దేశకత్వంలో ఆమె ఇంత దిగజారుడు వ్యాఖ్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. మహువా మొయిత్రా వ్యాఖ్యలపై పోలీసులు సుమోటగ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ జీవితంలో ఇంతకన్నా దిగజారుడు తనం ఇంకొటి లేదు. మహువకి ఏ కొంచెం సిగ్గు మిగిలి ఉన్నా క్షమాపణలు చెప్పాలి" అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ టీఎంసీ రాజకీయాలు అట్టడుగుస్థాయికి చేరాయి. విపక్ష నాయకులు మోదీపై అవమానకరమైన పదాలు ఉపయోగిస్తున్నారు. కాంగ్రెస్ టీఎంసీ రాజకీయాల్లో ద్వేష సంస్కృతిని వ్యాప్తి చేస్తోంది అని అన్నారు. ఎంపీ మహువా మొయిత్రా కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశి నాదం,చిట్ల గంగాధర్, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచ మల్లు, నరెందుల శ్రీనివాస్,వేముల దేవరజం,ఎడమల వెంకట్ రెడ్డి,బండారి మల్లికార్జున్, కొత్తకొండ బలాన్న, గంగాధర్, వీరన్న, బషెట్టి దుబ్బరజం, గంద్ర ప్రవీణ్ రావు,రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాలను తనిఖీ చేసిన విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల అర్బన్ మండలంలోని వివిధ ఎరువుల దుఖానాలను శనివారం కరీంనగర్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ ఎన్. అనీల్ కుమార్ తనిఖీ చేశారు. రసాయన ఎరువుల రిజిస్టర్లని, స్టాక్



బోర్డ్,నిల్వలను తనికి చేయడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో గల ఎరువుల మోతాదు రైతుల యొక్క అవసర మోతాదు తెలుసుకున్నారూ. అక్రమ నిలవలకి అమ్మకాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువుల అమ్మకాలని తప్పనిసరిగా ఈ ప్షాస్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి అన్నారు. వ్హారి వెంట మండల వ్యవసాయ అధికారి బి. వినీల, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ సంపత్ పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ చేయాలని ఎంపిడిఓకి వినతి

**సూర్యరాయికల్**

మండలంలోని మైతాపూర్ గ్రామంలో ప్రదర్శించిన ఓటరు జాబితాలో సవ రణలు చేయాలని ఎంపిడిఓ చిరంజీవి కి కాంగ్రెస్ మండల నాయకులు తలారి రాజేష్ వినతి పత్రం అందజే సారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చనిపోయిన వ్యక్తుల పేర్లు, కొంత




మంది ఓటర్ల పేర్లు రెండు చోట్ల (డబుల్) వచ్చినందున వాటిని తొలగించి ఓటర్ జాబితాను మరొకసారి పరిశీలించి,తుది ఓటర్ జాబితాను ప్రదర్శించాలని రాయికల్ మండల ఎంపీడీఓ చిరంజీవిని కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## గణనాథుని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

**సూర్య ఎండపల్లి**

మండలంలోని రాజారాంపల్లి గ్రామంలొ ఆదర్శ నగర్ యూత్ పద్మశాలి సంగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రోత్సవాలలో భాగంగా ఈ రోజు వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ మహాగణపతిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శైలెందర్ రెడ్డి ని శాలువాలతో సన్మానించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గాండ్ల చంద్రమౌళి, సోమిశెట్టి రమేష్,గాజుల లక్ష్మణ్,గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, మ్యాకల సంతోష్, గాజుల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, వెంకటస్వామి,మన్నె జితేందర్ పాల్గొన్నారు.



# రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

### - ఎంపీడీవో చౌడారపు గంగాధర్

**సూర్య సారంగాపూర్**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సూచన మేరకు రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీవో




చౌడారపు గంగాధర్ ప్రత్యేక సమా వేశం ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో ఓటర్ జాబితాలో అభ్యంతరాలు,పోలింగ్ స్టేషన్ల వివరములు, వాటి గురించి చర్చించారు. ఈ సందర్భంగా రేచపల్లి గ్రామంలో 4300 ఓటర్లు ఉన్నందున అదనంగా మరోక ఎంపీటీసి స్థానాన్ని పెంచేందుకు ఉన్నత అధికారులకు నివేదించాలని కోరుతూ వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎంపీడీవో గంగాధర్ ను కోరారు. భీమ్ రెడ్డి గూడెం, లచ్చ నాయక్ తండ, మేడారం తండా గ్రామాల్లో కలిపి 1000 మంది కన్నా ఓటర్లు తక్కువ ఉన్నందున మరొక ఎంపిటిసి స్థానాన్ని పెంచేందుకు నిబంధనలను లేవని ఎంపీడీవో గంగాధర్ వివరించారు. గ్రామపంచాయతీల వారిగా ఓటర్ల ఇబ్బందులు లేకుండా మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీల గాను 37 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయమన్నారు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. వచ్చే నెల 2న మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ల తుది జాబితాను ప్రదర్శించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సురేష్ రెడ్డి, పర్యవేక్షకులు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంద్ర రామచంద్రారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రెంటం జగదీష్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆసాడి హరీష్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు బేర మహేష్, ప్రసాద్ గౌడ్, ఇబ్రహీం, రాజేందర్ రెడ్డి, అప్పం స్వామి, మానాల వెంకటరమణ, గడ్డం మహిపాల్ రెడ్డి, కంచర్ల శివ, మర్రిపెల్లి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# విలువిద్య క్రీడలో సత్తా చాటిన జిల్లా వాసి

## - ఘనంగా సన్మానించిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

విలువిద్య క్రీడలో పెద్దపెల్లి జిల్లా వాసి సత్తా చాటి బంగారు పతకన్ని కైవసం చేసుకుంది. ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ కు చెందిన తానిపర్తి చికిత కెనడా వేదికగా జరిగిన విన్నిపెగ్ 2025 వరల్డ్ యూత్ ఛాంపియన్ షిప్ ఆర్చరీ పోటీల్లో అండర్ 21 మహిళల కాంపౌండ్ విభాగంలో 20 వయసు గల తానిపర్తి చికిత అగ్రశ్రేణి క్రీడాకారులను మట్టి కరిపించి స్వర్ణ విజేతగా నిలిచి భారతదేశ మొదటి మహిళా కాంపౌండ్ ఆర్చర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చికితను ఘనంగా సన్మానించారు.



అనంతరం మాట్లాడుతూ విలువిద్య క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో బంగారు పతకం సాధించడం అభినందనీయమని ప్రశంసించారు. తానిపర్తి చికిత సాధించిన విజయం జిల్లాలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచి మరింత ఎత్తు అయిన శిఖరాలను అధిరోహించేందుకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. క్రీడాకారిణి భవిష్యత్తులో ఆర్చరీ లో ఒలంపిక్స్ లో కూడా రాణించి భారత దేశానికి, పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్,ఆర్చరీ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముస్త్యాల రవీందర్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ అమెరిశెట్టి తిరుపతి, కుమార్, సుల్తాన్పూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో ప్రభుత్వం విఫలం

## - ఏబివిపి రాష్ట్ర సంయుక్తకార్యదర్శి రాకేష్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

హాస్టల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కనీసం నాణ్యమైన భోజనాన్ని అందించడంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ విమర్శించారు. పెద్దపల్లిలోని సిరి ఫంక్షన్ హాలులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాకేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంతరెడ్డి విద్యారంగాన్ని అస్థవ్యస్థం చేసి పడేశారని, రూ.8,700 కోట్ల ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్సుమెంటు పెండింగులో ఉన్నాయని, వాటిని విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అనేకమార్లు ప్రభుత్వాన్ని కోరినా ఫలితంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలరుషిప్పులు, ఫీజు రీయింబర్సుమెంటు అందక కళాశాల యాజమాన్యాలు



ఫీజులను విదార్థుల నుండి వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి పరిష్కరించాల్సిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా బాధాకరమని అన్నారు. అనుమతులు లేకుండా ప్రయివేటు కార్పోరేట్ పాఠశాలలు నడుస్తున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు విద్యాసంస్థలకు అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. జిల్లావ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్లలో వసతులు సరిగాలేని కారణంగా అద్దెభవనాల్లోని ఇరుకుగదుల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకుండా తాత్సారం చేస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో భోధన, భోధనేతర సిబ్బంది లేకపోవడం వల్ల విద్యార్థులే పాఠాలను చదువుకోవాల్సిన దౌర్భాగ్యమైన స్థితికి తెలంగాణా రాష్ట్రం దిగజారిందని ధ్వజమెత్తారు. గురుకులాల్లో నిత్యకృత్యంగా మారిన ఫుడ్ పాయిజన్ పరిస్థితిలను ప్రభుత్వం అరికట్టలేక పోయిందని ఆక్షేపించారు. సకాలంలో ఫీజులు అందక డిగ్రీ కళాశాలలు మూసివేయబడ్డాయని దీనికి కారణం ప్రభుత్వ మొండి నిద్రేనన్నారు. తక్షణమే విద్యా సంస్థలను, విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని, లేనిపక్షంలో భారీ ఉద్యమాలతో ప్రభుత్వ పథనానికి శ్రీకారం చుడతామని రాకేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, నగర కార్యదర్శి అజయ్, స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ రాష్ట్ర కో-కన్వీనర్ మారం సందీప్, అరవింద్ పాల్గొన్నారు.

# విగ్నేశ్వర మంటపాల్లో కుంకుమ పూజలు, అన్న ప్రసాద వితరణ

## - మారు మ్రోగుతున్న మైకులు, వెల్లివిరిస్తున్న భక్తి పర్వం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడల ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని మంటపాల వద్ద గణనాథుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు. వాడవాడలా ఎక్కడ చూసినా వినాయక మంటపాలు, మారుమ్రోగుతున్న మైకులు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాల ఏర్పాట్లు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోగల ఊషన్నపల్లి గ్రామంలోని యాదవనగర్ లో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని మంటపం వద్ద భక్తులు మేడి శంకర్, రానవేన వెంకట రాజం, ముష్కే సంధిల రాజయ్య, కొమ్ము సదయ్య, బూడిది కొమురయ్య, పెంట మల్లమ్మ లు మహా అన్న ప్రసాద వితరణ



కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదేవిధంగా గ్రామములోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన విగ్నేశ్వర స్వామి మంటపం వద్ద ఆవుల సుగుణ- రామన్న, ఆవుల హరిప్రియ-శ్రీకాంత్ దంపతులు, ఆవుల ఆరుష్ నందన్ లు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, నిర్వహించారు. విగ్నేశ్వర స్వాముల వారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ప్రత్యేకంగా దంపతుల పూజ నిర్వహించారు. భక్తులకు గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గతంలో ఎన్నడు లేని విధంగా విఘ్నేశ్వర స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, మహా అన్న ప్రసాద కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.



# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య పెద్దపల్లి రూరల్**



మండలంలోని చీకురాయి గ్రామానికి చెందిన మొండెద్దుల అంజి శుక్రవారం రాత్రి జ్వరంతో భాదపడుతూ చికిత్స పొందుతూ మృతిచెందాడు. గత కొద్ది రోజుల క్రితం తీవ్ర జ్వరం రాగా స్థానికంగా ప్రైవేట్ వైద్యం చేయించుకున్నాడు. తగ్గకపోవడంతో పెద్దపల్లిలో ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకుని చికిత్స పొందిన ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అంజి మృతి చెందినట్లు నిర్ధారించారు. అంజి మృతితో భార్య, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలి

## - నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే విజయరమణ రావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన వేడుకలను జరుపుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ (ఎల్లమ్మ గుండమ్మ చెరువు) పై మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నిమజ్జనం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన జరిగే నిమజ్జన వేడుకలను భక్తులు భక్తి శ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. నిమజ్జన వేడుకలను వీలైనంత తొందరగా పూర్తి అయ్యేలా చూసుకోవాలని సూచించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రెండు భారీ క్రేన్లను గణనాథులను నిమర్జనం చేసేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు,భక్తులు పోలీస్, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఏసీపీ గజ్జి కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఎలక్ట్రిసిటీ ఏఈ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ ఆకస్మిక తనిఖీలు

**సూర్య సెంటినరీకాలనీ**

కమాన్పూర్ మండల కేంద్రంలో కరీంనగర్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది.



ఇట్టి తనిఖీలయందు స్టాక్ రిజిస్టర్స్, భౌతికంగా నిల్వ ఉన్న బస్తాల సంఖ్య, ఈ-పాస్ మిషన్ అమ్మకాలను పరిశీలించారు. తనిఖీలలో ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించిన బ్లాక్ మార్కెటింగ్ నిర్వహించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ వరుణ్ ప్రసాద్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వరుణ్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఏఈ శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, కానిస్టేబుల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్‌లో టి బి నిర్మూలన శిబిరం

**సూర్య ఎలిగేడు**

టిబి ముక్తా భారత్ అభ్యన్‌లో భాగంగా శనివారం నర్సాపూర్ లో టిబి నిర్మూలన



క్యాంప్‌ను నిర్వహించామని పిహెచ్‌సి డాక్టర్ నిస్సి క్రిష్టాన తెలిపారు. వ్యాధిపై పలువురికి అవగాహన కల్పించి 102 మందికి ఎక్సరే పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లత ఎంఎల్.హెచ్.పి డాక్టర్ సిందూర, సూపర్ వైజర్‌లు సురేందర్, నాగమణి, లక్ష్మన్, ఎఎన్ఎం లత, ఆశాలు స్వప్న, శారద, ఎక్సరే టెక్నీషియన్ ఆవేశ్, ఎల్‌డి కంప్యూటర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కనుకులలో ఉచిత కట్టు శిక్షణ కేంద్రం

**సూర్య-సుల్తానాబాద్**

మండలంలోని కనుకుల గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రా



న్ని శనివారం పంచాయతీ కార్యదర్శి పెద్దపల్లి రాధా ప్రారంభించారు. ఈ సంస్థ ద్వారా మహిళలకు 50 శాతం సబ్సిడీపై కుట్టు మిషిన్లు అందజేసి నెల రోజులపాటు ఉచిత శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ అందజేయబడుతాయని జిల్లా కోఆర్డినేటర్ ధనలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ట్రైనర్ బండారి మమత, సీఏ రజిత పాల్గొన్నారు. ఇట్టి అవకాశాన్ని గ్రామాలలోని మహిళలు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. కనుకులలో కట్టు మిషన్ ప్రారంభించిన గ్రామ స్వరాజ్య సంస్థకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**- జూనియర్ సివిల్ జడ్జి యేగి జానకి**

**సూర్య ధర్మపురి**



చట్టపరంగా మహిళలకు సైతం సమాన హక్కులు ఉన్నాయని, ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి యేగి జానకి అన్నారు. శనివారం ధర్మపురి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి మహిళల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి వివిధ రకాల హక్కులు లభించాయని, ఇదే క్రమంలో మహిళలకు సమాన హక్కులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి విద్యార్థులు మహిళలు అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల నుంచి మొదలుకొని ప్రతి ఒక్క రికి చట్టాలలో ఉన్న హక్కులు వాటిని సద్వినియోగం చేసుకునే అంశంపై ప్రతి ఒక్కరు తెలుసుకున్నప్పుడే న్యాయాన్ని పొందగలుగుతారని తెలిపారు. న్యాయ స్థానం అందరికీ అందుబాటులో ఉండి సమాన హక్కులు కల్పిస్తుందని భావించాలన్నారు. మహిళలకు ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనా, ఇతర సమస్యలు ఉన్న న్యాయస్థానాన్ని ఆశ్రయించి తమను తాము కాపాడుకునే హక్కులు ఉన్నాయని వివరించారు. విద్యావంతులుగా సమాజానికి అందుతున్న తరుణంలో ప్రతి విషయంపై అవగాహన పెంపొందించుకొని తమ వంతుగా సహాయాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్, సీఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్ఐ ఉదయ్ కుమార్, బార్ అసోసియేషన్ ట్రెజరీ జాజాల రమేష్, న్యాయవాదులు రామడుగు రాజేష్, సంబరాజుల కార్తీక్, ఓరగంటి చంద్రశేఖర్, కలమడుగు కీర్తి, కస్తూరి శరత్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీస్ సూచనలు పాటించాలి

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అశోక్



కుమార్ సూచించారు.జిల్లా కేంద్రంలో కేంద్రంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వహకులకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు రాత్రి నలుగురు వాలంటరీలు మండపంలోనే ఉండాలని అన్నారు. జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు పోలీసు శాఖ వారిచే సూచించబడిన సూచనలు పాటించాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సమస్యలు ఉంటే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు పాటించాలని, ఏలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. అధికారులకు బందోబస్తు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని, మండపం వద్ద ఏర్పాటు చేసిన పాయింట్ బుక్ లను చెక్



చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పికెట్లను పరిశీలించి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ రఘు చందర్,SB ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ఎస్.ఐలు ఉన్నారు.

## న్యూ టైగర్స్ గణేష్ మండపం వద్ద అన్నదానం

**సూర్య, వేములవాడ**



శ్రీ గణేష్ నవ రాత్రి ఉత్సవాల లో భాగంగా న్యూ టైగర్స్ యూత్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ఎన్ని ఆటంకాలు వచ్చినా శ్రీ గణేష్ నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఉండి పాడి పంట సమృద్ధిగా పండాలని కోరారు. అన్నదాతగా నిలిచిన ఇప్పపుల అజయ్ ను నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు పులి రాంబాబు గౌడ్, ఫీర్ మహమ్మద్,ఇప్పప్పుల అజయ్, కట్కూరి శ్రీనివాస్,తోటరాజు, ముంజ ఉమేందర్, దూలం రఘు,ఉడుతల కిషన్, గుర్రం అశోక్, ఎండి వల్లీ, చంద్రగిరి ప్రవీణ్, రమణ యాదవ్, ఎండి సాబీర్, చికోటి శ్రీహరి, తంగళ గణేష్ భక్తులు పాల్గొన్నారు.

## కస్తూరిబాలో సీట్ల కోసం దరఖాస్తు చేసుకోండి...

**- పాఠశాల ప్రత్యేక అధికారిణి కవిత**

**సూర్య రామడుగు**

రామడుగు మండలం వెదిర గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరో తరగతిలో 20 సీట్లు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీలో 25 సీట్లు ఎంపీహెచ్ డబ్ల్యూ (స్త్రీలు) 10 సీట్లు ఖాళీగా ఉన్నా యని అర్హత గల విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.స్పాట్ అడ్మిషన్ సెప్టెంబర్ 1న నిర్వహిస్తామని పాఠశాల ప్రత్యేక అధికారిని కవిత దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య,ముస్తాబాద్**



బిహార్ 'ఓటర్ అధికార్ యాత్ర'లో రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని, ఆయన తల్లిని దూషించినందుకు శనివారం రోజున ముస్తాబాద్ బిజెపి మండల అధ్యక్షులు సౌల్లా క్రాంతి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాహుల్ గాంధీ రాజకీయాలు మరింత దిగజారిపోయాయని,దాన్ని దేశం మొత్తం గమనిస్తోందని అన్నారు.రాహుల్ చేసింది 'ఓటర్ అధికార యాత్ర' కాదని, ఓటు బ్యాంకు కాపాడుకునేందుకు చేస్తున్న 'చొరబాటుదారుల రక్షణ యాత్ర' అని ఆయన దుయ్యబట్టారు.ఏ ప్రజాస్వామ్యానికి అయినా ఎన్నికలే ఆత్మ అని,ఆ వ్యవస్థను కలుషితం చేయడానికి చొరబాటుదారులను అనుమతిస్తే దేశం ఎలా సురక్షితంగా ఉంటుందని ఆయన ప్రశ్నించారు."ప్రపంచం మొత్తం ప్రధాని మోదీని గౌరవిస్తోంది.కానీ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భారత రాజకీయాల్లో దూషణలు,ధిక్కారాలతో ప్రతికూల రాజకీయాలను ప్రారంభించారు. బిహార్‌లో చొరబాటుదారులను రక్షించే ఒక యాత్రను ఆయన చేపట్టారు.అందులో కాంగ్రెస్ నేతలు మోదీ తల్లిని అత్యంత జిగుప్సాకరమైన భాషలో దూషించారు.అలాంటి మాటలు మాట్లాడితే అధికారం వస్తుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారా? రాహుల్ గాంధీ మీకు కొంచమైనా సిగ్గుమిగిలి ఉంటే మోదీకి,ఆయన తల్లికి,దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు" కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, కరెడ్ల మల్లారెడ్డి,కోల కృష్ణ,కస్తూరి కార్తీక్ రెడ్డి,బాధ నరేష్,చికోటి మహేష్,చిట్టినేని శ్రీనివాస్ రావు,కరెడ్ల రమేష్ రెడ్డి,మీస శంకర్,నర్ర ప్రశాంత్ రెడ్డి,పెంజర్ల కళ్యాణ్, రాయం రాజు, బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నిరంతర కృషితోనే ఉన్నత శిఖరాలు

**- ఉత్సాహంగా ఎస్ ఆర్ కళాశాల ప్రెషర్స్ డే వేడుకలు**


**సూర్య కరీంనగర్**



నిరంతర కృషితోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని ఎస్ ఆర్ విద్యా సంస్థల కరీంనగర్ జోనల్ ఇన్‌ఛార్జి తిరుపతి అన్నారు. శనివారం ఎస్ ఆర్ కాలేజీ గర్ల్స్, జ్యోతినగర్ విభాగం జూనియర్ కాలేజీ ప్రెషర్స్ వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌ఛార్జి తిరుపతి మాట్లాడుతూ.. ఉన్నత లక్ష్యాలను చేరేందుకు విద్యార్థులు ప్రణాళికతో సాగాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరీంనగర్ జోనల్ ఇన్‌ఛార్జి తిరుపతి, డీన్ అశోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ పద్మ, ఇతర ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## షనల్ ఇన్స్పైర్ స్కాలర్షిప్లకు మాస్ట్రో విద్యార్థుల ఎంపిక

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని స్థానిక మాస్ట్రో జూనియర్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు సంకోజి నిహారిక 993, సత్తి సీతారెడ్డి 992, సాయిస్త న్యూరెన్ 992, గుండవేణి సుష్మ శ్రీ 988లు దేశవ్యాప్తంగా సైన్స్ విద్యార్థులకు అందించే నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ లకు ఎంపిక కావడం జరిగింది.ఇన్స్పైర్ స్కాలర్షిప్‌లకు ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 80 వేల రూపాయల చొప్పున ఐదు సంవత్సరాలకు గాను మొత్తం నాలుగు లక్షల రూపాయలు అందుకుంటారు. ఇన్స్పైర్ స్కాలర్షిప్ లకు ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్, ఉపన్యాసక బృందం అభినందించి సన్మానించారు.

## యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌ల నియామకం


**సూర్య,రాయికల్**



జగిత్యాల్ జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్,కో కో ఆర్డినేటర్స్ నియామకాలు జరిగాయి. దీనిలో భాగంగా రాయికల్‌కు చెందిన జగిత్యాల్ జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్‌గా రాయికల్ పట్టణానికి చెందిన యువకుడు బొద్దుల శివ కుమార్,రాయికల్ మండల్ కో ఆర్డినేటర్ గా ప్రహ్లాద హరీష్ కుమార్,కో కో ఆర్డినేటర్‌గా ఎండి.సజ్జన్‌ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు.రాయికల్ యువకులకు చోటు దక్కడం రాయికల్ మండల్ కాంగ్రెస్ నాయకులకు,యువజన కాంగ్రెస్ నాయకుల్లో ఉత్సాహం నింపిందనీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, రాయికల్ మండల్ యువజన కాంగ్రెస్ నాయకులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## హాస్టల్‌లను తనిఖీ చేసిన ఎంపీడీవో రాజేశ్వరి

**సూర్య సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హాస్టల్ లను ఎంపీడీవో రాజేశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదిలోకి వెళ్లి పరిశుభ్రత వంటలు సరిగా చేస్తున్నారా లేదా మెనూ ప్రకారం వంటలు వండుతున్నారా అని వంట సిబ్బందిని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆడెపు మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ, సన్మానం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ హెూదాల్లో సుదీర్ఘ కాలం పాటు విశేష సేవలందించి శనివారంనాడు పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన జె.రాజయ్య 42 సంవత్సరాలు, సిఎస్‌బిలో ఎస్సైగా పనిచేస్తున్న ఎంఎ మజీద్ 42 సంవత్సరాలు, గంగాధర పిఎస్‌లో ఎస్సైగా పనిచేస్తున్న పి బాపు 42 సంవత్సరాలులు ఉన్నారు. వీరంతా తమ ఉద్యోగ జీవితంలో పోలీసు శాఖకు అంకిత భావంతో సేవలందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అనంతరం, పోలీస్ కమీషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపి కలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్ష లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పులు తడకగా ఓటర్ లిస్టు ప్రక్రియ

**- మాడిశెట్టి సంతోష్ కుమార్ కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు**

**- ఓటర్ లిస్ట్‌లో అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలి**

**సూర్య కొత్తపల్లి / కరీంనగర్ రూరల్**



కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు మాడి శెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిన్న ప్రకటించిన ఓటర్ లిస్టులో అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ కఠిన రూరల్ ఎంపీడీవోకి అభ్యంతరాలతో కూడిన వినతి పత్రాలను అందించారు. అదేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీలో స్థానిక సంస్థల ఓటర్ లిస్టులో ప్రధానంగా కనబడిన అభ్యంతరాలను వారికి తెలియజేసిన వాటిలో ముఖ్యంగా కొన్ని సంవత్సరాలుగా చనిపోయిన వ్యక్తి పేరు ఓటరు లిస్టు నుండి తొలగించకపోవడం, గ్రామంలో ఓటు హక్కు కలిగి ఉండి, వేరే ప్రాంతంలో తిరిగి ఓటు హక్కు కలిగి ఉండటం, గ్రామానికి చెందిన మహిళలు ఓటరు వివాహం జరిగి ఇక్కడ ఓటు హక్కు కలిగి ఉండడం వారి అత్తగారి ఇంటి వద్ద కూడా ఓటు హక్కు నమోదు చేసుకోవడం. అదేవిధంగా ఒకే గ్రామపంచాయతీ నందు డబల్ ఓటు కలిగి ఉన్న కూడా ఓటు హక్కును తొలగించకపోవడం, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే వార్డులో లేకపోవటం ఒక ఇంటి నెంబర్‌పై ఎక్కువ ఓట్లు నమోదు కావడం. అదేవిధంగా అదే వార్డులో గతంలో ఓటు హక్కు కలిగి ఉండి ఇప్పుడు వేరే వార్డులోకి ఓటు నమోదు కావడం  ఇలా ఓటర్ లిస్ట్ లో ఎన్నో తప్పులు తడకలు నమోదు కాబడ్డాయి గతంలో కూడా ఎన్నోసార్లు ఈ సమస్యలను అధికారుల దృష్టి తీసుకుపోయినప్పటికీ కూడా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మరి చర్యలు తీసుకోవాలని కారణాలు ఏంటి తెలియపరచాలని ఇకనైనా రాముల రోజుల్లో విడుదల ఓటర్ లిస్టులో ఈ తప్పులు పురావతం కాకుండా ఈ సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరుతూ. ఒక నిర్దిష్ట ప్రాణాలిక ప్రకారం పద్ధతి ప్రకారం పని చేయని కారణంగా, క్షేత్రస్థాయిలో పనిచేయని కారణంగా లేదా సమయం లోపం కారణంగానో ఈ సమస్యలు ఏర్పడుతున్నాయని అనుమానం కలుగుతుంది అదే విధంగా కొత్త ఓటు కోసము గ్రామపంచాయతీల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కొత్త ఓటులకి ఓటు హక్కును కల్పించాలని కోరుతూ పై సమస్యలన్నింటిపై పరిష్కారం చేయాలని వారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాండ్ల గోపాల్, దూడం శ్రీనివాస్, దామరపల్లి శివారెడ్డి, ఫ్యాక్స్ మాజీ డైరెక్టర్ సాయిల మహేందర్, కస్తూరి రాఘవేందర్ రెడ్డి, గుర్రం కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రమేష్ గండు సంజీవ్ దూడం రమేష్, రేగుల రమేష్, సాయిల వినయ్, వరి సంతోష్, కోట మునీందర్, రమేష్, నగేష్, సంజీవ్,స్వామి పాల్గొన్నారు.

## గణపతి పాట ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి పాటను  ఆవిష్కరించిన పారమిత విద్యాసంస్థల చైర్మన్ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న కిట్ల చరణ్ ఆలపించి, నటించిన "ఎలుక మీద రావయ్యా ఓ గణపయ్యా" అనే గీత పోస్టర్, యూట్యూబ్ మాధ్యమంలో పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు ఆవిష్కరించారు. చరణ్ చిన్నప్పటి నుండి తన తండ్రి కిట్ల శ్రీనివాస్ ప్రోత్సాహంతో సంగీత సాధన చేస్తున్నాడు. తనకు సంగీతంపై ఉన్న మక్కువ వల్లనే తను సంగీతంలో అద్భుతంగా రాణిస్తూ పాటలకు చక్కటి సంగీతాన్ని అందించ గలుగుతున్నానని చరణ్ తెలిపాడు. ఈ సందర్భంగా 7వ తరగతి లోనే పాటలకు చక్కటి సంగీతాన్ని అందించిన చిన్నారి చరణ్‌ను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు, డైరెక్టర్స్ టి.యస్.వి.రమణ, హన్మంత రావు, విద్యార్థి తండ్రి కిట్ల శ్రీనివాస్, పి.డి. రామానంద తీర్థ లు అభినందించారు.

## పాఠశాలకు గ్రిల్స్ పెట్టించిన పాఠశాల హెచ్‌ఎం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణానికి చెందిన సోమిడి జయలక్ష్మి అనే ఉపాధ్యాయురాలు కొత్తపెల్లి మండలంలోని ఆసిఫ్ నగర్ ఎస్సీ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తున్నారు. వారి అమ్మ మంద చంద్రమ్మ జ్ఞాపకార్థంగా ఆ పాఠశాలలో కూర్చోవడానికి విద్యార్థులకు బెంచీలు లేకపోవడంతో, విద్యార్థుల సౌకర్యార్థం తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి 10 డెస్క్ బెంచీలు, 4 కుర్చీలు, కోతులు లోపలికి రాకుండా ఐరన్ గ్రిల్స్ ఆ పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న సోమిడి జయలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తుమ్మ ఆనందం, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారు ఇబ్బంది పడకుండా ఉండడానికి, తన వంతు శాయము చేశానని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కమల మనోహర్, గ్రామ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు అరుణ్, సి ఆర్ పి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ నగర్‌లో అంగరంగ వైభవంగా గణనాథుని పూజా కార్యక్రమాలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణం అశోక్ నగర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. అశోక్ నగర్ లోని జెండా చౌరస్తా, అశోక్ నగర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుల వద్ద కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. కుంకుమ పూజా కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టికార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కుల ఉమారాణి, రమణ, విగ్రహ దాతలు  గొట్టిముక్కుల జమున మహేష్‌లతోపాటు అశోక్ నగర్ యూత్ క్లబ్ సభ్యులు కందుకూరి వాత్సవ్ కట్ట రాజేష్, వంకార్ పరుశురాం, సందీప్, రవితేజ రావుల బిట్టు, పెందోట వినేష్‌లతోపాటు మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టి గణనాథుని నిమజ్జనం

**- పాల్గొన్న మాజీ మేయర్ సునీల్ రావు**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ భగత్‌నగర్ మాజీ మేయర్ క్యాంపు కార్యాలయంలో మూడు రోజులపాటు పూజలందుకున్న మట్టి గణనాథుని నిమజ్జన వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, అపర్ణ సునీల్ రావులు చివరి పూజలు చేసి మానేరు డ్యాంలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించడం వలన విఘ్నాలు తొలగి శ్రేయస్సు కలుగుతుందని, పర్యావరణానికి హాని చేసే పీఓపీ విగ్రహాల స్థానంలో ప్రతి ఒక్కరు మట్టి గణనాథులను ప్రతిష్ఠించాలని పిలుపునిచ్చారు. గౌరిశెట్టి మనోహర్, భగత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వినాయకుడి వద్ద దీపారాధన

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ 42వ డివిజన్ కట్టరాంపూర్‌లో రాంపూర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుని వద్ద మూడవ రోజు దీపారాధన కార్యక్రమం జరిగింది. ముందుగా విగ్నేశ్వరుడికి పూజలు, నైవేద్యాలు సమర్పించగా అనంతరం మహిళలు దీపాలు వెలిగించి ప్రార్థనలు చేశారు. పిల్లలతో కలిసి దాండియా ఆడుతూ వేడుకను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అభిరామ్,శ్రీనాథ్, రాజు, గణేష్, సాయి కిరణ్, సాయి తేజ, సంజయ్, రోహిత్, సాహిత్, ప్రణీత్, మనోజ్, రాజకుమార్, దర్గమ్మ, నవ్య, మంజుల, సునిత, ముని కుమారి, రాజేశ్వరి, స్వప్న, రాధవేని, కృష్ణవేణి, సంజుక్త, సందీప్తి పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో వ్యాసరచన పోటీలు

**- విద్యార్థులకు సైకిళ్ల బహూకరణ**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఎం.ఆరాధ్య, బి.అక్షిత్ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించి బిఎస్ఏ హర్కులెస్ సైకిళ్లు బహుమతిగా అందుకున్నారు. 20మంది విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు పొందారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించడానికి ఇలాంటి పోటీలు ఉపయుక్తమని, సైక్లింగ్ ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, హర్కులెస్ కంపెనీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న వాకింగ్ ట్రాక్ పనులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్ పనులు ఊపొందుకున్నాయి. 10 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన వాకింగ్ ట్రాక్ పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య సందర్శించి పరిశీలించారు. ట్రాక్ ఉండే ప్రాంతంలో మొదట మట్టి పోసి దానిని చదును చేస్తున్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌కు పలు సూచనలు ఆయన అందజేశారు. నాణ్యత విషయంలో రాజీపడరా దని, నిబంధనల మేరకు పనులు నిర్వహించాలని అన్నారు.

## ఓటరు జాబితాపై ఎంపిడివోకు ఫిర్యాదు

**సూర్య, వీణవంక**



స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇటీవల తయారు చేసిన ఓటర్ జాబితాలో పూర్తిస్థాయిలో సరిగా లేనందున తక్షణమే వాటిని సరిచేయాలని శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఎంపిడివో శ్రీధర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్ర భగవాన్ రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తుకై కట్టుబడి

# భావిభారత పౌరులపై పెట్టుబడి

## - విద్యార్థుల కలలకు జీవం పోస్తున్న బండి సంజయ్ - 20,000 సైకిళ్ల పంపిణీ విజయవంతం

## - ట్రింగ్ ట్రింగ్ మోగిస్తూ ఉత్సాహంతో బడికి - విజనరి నాయకునికి విశ్వవ్యాప్త జేజేలు

ఒక దేశ భవిష్యత్తు తరగతి నాలుగు గోడల మధ్య రూపు దిద్దుకుంటుంది. పాఠశాల గదిలో కూర్చుని అక్షరాలను నేర్చుకుంటున్న పిల్లవాడు రేపు శాస్త్రవేత్తగా,వైద్యుడిగా, ఉపాధ్యాయుడిగా,సైనికుడిగా లేదా నాయకుడిగా దేశానికి సేవ చేస్తాడు.విద్యార్థులకు అందించే ప్రతి సహాయం,చేసే ప్రతి ఖర్చు దేశానికి పెట్టిన బలమైన పునాది.ఈ దృక్పథాన్ని ఆచరణలో నిజం చేసి చూపిన విజనరి నాయకుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.తన పార్లమెంటరీ పరిధిలో 20,000 సైకిళ్లను విద్యార్థులకు అందజేయడం ద్వారా ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి దేశ భవిష్యత్తు పట్ల తనకున్న కట్టుబడిని చాటుకున్నారు. చాలామందికి సైకిల్ అనేది సాధారణ ప్రయాణ సౌకర్యం మాత్రమే అనిపించవచ్చు.కానీ పల్లెలో,చిన్న పట్టణాలలో నివసించే విద్యార్థులకి అది ఒక కలల సాధనం. పాఠశాలలు దూరంగా ఉండటంతో చాలా మంది పిల్లలు కిలోమీటర్ల దూరం నడుచుకోవాల్సి వస్తుంది.ఆ ప్రయాణం కొన్నిసార్లు వారి చదువు పట్ల ఆసక్తిని తగ్గిస్తుంది.కొందరికి అయితే అది చదువును మానేయాల్సిన పరిస్థితి తెస్తుంది.అటువంటి విద్యార్థులకు సైకిల్ కేవలం ఒక వాహనం మాత్రమే కాదు,అది అతని కలలకి దారి చూపే తాళం చెవి.సైకిల్ వల్ల సమయం ఆదా అవుతుంది,శారీరక శ్రమ తగ్గుతుంది,చదువుపై దృష్టి పెరుగుతుంది.పాఠశాలకు వెళ్లడం ఒక భారంగా కాకుండా ఆనందంగా మారుతుంది.ఈ మార్పు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. భారత దేశం అభివృద్ధి చెందుతున్న దేశం.ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో విద్య అందరికీ చేరుకోవడంలో అడ్డంకులు ఉన్నాయి.పాఠశాలల దూరం,రవాణా సౌకర్యాల లోపం,పేదరికం ఇవన్నీ పిల్లల విద్యను అడ్డుకుంటున్నాయి. ఇలాంటి సమయంలో ఒక సైకిల్ అనేది కేవలం ఒక వాహనం కాదు,అది విద్యార్థి భవిష్యత్తులో వెలుగులు నింపే పెట్టుబడి.భావి భారత పౌరులపై పెట్టుబడి పెట్టడం అంటే దేశ భవిష్యత్తులో పెట్టుబడి పెట్టడమే అన్న సత్యాన్ని బండి సంజయ్ కుమార్ గారు ఈ చర్య ద్వారా నిరూపించారు.నేటి సహాయం రేపటి విజయగాథ అవుతుంది. ఒక విద్యార్థి చదువుకొని ఎదిగితే,అతని కుటుంబం ఎదుగుతుంది.ఒక కుటుంబం ఎదిగితే గ్రామం అభివృద్ధి చెందుతుంది.గ్రామం ఎదిగితే దేశం ఎదుగుతుంది.ఈ గొలుసులో ప్రక్రియలు ప్రతి సైకిల్ ఒక కొత్త బలమైన లింక్ సాధనంగా ఉపయోగపడుతుంది.





మానకొండూరు నియోజకవర్గం లో సైకిళ్ల పంపిణీ సమయంలో సైకిల్ చేతికి అందిన ఆనందంలో పదవ తరగతి విద్యార్థిని ఉద్వేగానికి లోనయి ఆనందభాష్పాలు రాల్సింది.పేదరికంలో మగ్గుతున్న విద్యార్థులు తాము కలలుగన్న వెహికల్ తమ చేతికి అందితే ఎంత సంబరపడతారన్నదానికి ఈ సంఘటన నిదర్శనం.ఇది ఆ ఒక్క విద్యార్థిని భావోద్వేగం మాత్రమే కాదు వేలాది మంది నిరుపేద విద్యార్థుల భావోద్వేగానికి ప్రతిబింబం. నిరుపేద విద్యార్థుల కళ్ళల్లో సంతోషాన్ని నింపి, చదువులో ఉత్సాహాన్ని పెంచే లక్ష్యంగా సైకిళ్ల పంపిణీ కొనసాగింది.ఇది ప్రభుత్వ స్కీం కాదు.ఇది ఒక సామాజిక నిబద్ధత కలిగిన నాయకుని ఔదార్యం.భవిష్యత్తు భారతాన్ని బలంగా నిర్మించాలన్న దృఢ సంకల్పం.విలువైన మానవ వనరులను దేశానికి అందించాలన్న తపన. చదువును ప్రోత్సహించి పేదరికం నుండి బయటకు తీసుకురావాలన్న దూర దృష్టి. 20,000 సైకిళ్ల పంపిణీ అనేది కేవలం సంఖ్య కాదు.అది ఇరవైవేల కుటుంబాల్లో ప్రోత్సాహక వెలుగు.తల్లిదండ్రుల గుండె నిబిడత.ఇరవైవేల విద్యార్థుల ఆశల పయనం, ఆత్మవిశ్వాసం.డాక్టర్ కావాలని కలగంటున్న విద్యార్థి,ఉపాధ్యాయుడిగా సేవ చేయాలని కోరుకుంటున్న బాలుడు,సైనికుడై దేశాన్ని రక్షించాలని సంకల్పించిన యువకుడు,సైంటిస్ట్ కావాలని కోరుకొనే బాలికల కలల వెనుక సైకిల్ అందించే ప్రోత్సాహం దాగుంటుంది.సైకిల్ గమ్యస్థానానికి చేర్చే సాధనం మాత్రమే కాదు,కలల గమ్యానికి తీసుకెళ్లే వంతెన. ఈ ప్రయత్నం విద్యార్థులకు కేవలం సౌకర్యం ఇవ్వడం మాత్రమే కాదు,వారిలో ఒక ఆత్మవిమర్శను రేకెత్తించి,నా కోసం దేశం ఇంత చేస్తోంది,నేను దేశం కోసం ఏమి చేయాలి ?అనే ప్రశ్న ప్రతి విద్యార్థి మనసులో మొలకెత్తేలా చేస్తుంది.ఇదే నిజమైన స్ఫూర్తి,నిజమైన దేశభక్తి.విద్యార్థులు చదువుకొని ఎదిగాక సమాజానికి సేవ చేసి,తమ గ్రామాన్ని,తమ రాష్ట్రాన్ని,తమ దేశాన్ని గర్వపడేలా చేయాలి.అదే ఈ సైకిల్ పంపిణీకి నిజమైన విజయగాథ అవుతుంది.దేశ భవిష్యత్తును బలంగా నిలబెట్టాలంటే నేటి విద్యార్థులే బలంగా ఉండాలి.వారికోసం వేసిన ప్రతి అడుగు,ఇచ్చిన ప్రతి సదుపాయం రేపటి భారతాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుంది.ప్రతి సైకిల్ ఒక ఆశా కిరణం,ప్రతి విద్యార్థికి ఒక వెలుగుదారి.ఇరవైవేల సైకిళ్లు రేపటి వేలాది విజయగాథలకు నాంది.ఇది కేవలం ఒక సహాయం కాదు,ఒక ప్రేరణ,ఒక స్ఫూర్తి,ఒక ఉద్యమం.విద్యార్థుల కలలకు రెక్కలు ఇస్తున్న బండి సంజయ్ గారి ప్రయత్నం ప్రతి ఫలాలను ఇవ్వాలని,రేపటి భారతాన్ని వెలుగులతో నింపాలని కాంక్షిద్దాం.సైకిళ్ల పంపిణీ ఒక సామాజిక ప్రేరణగా దేశవ్యాప్తంగా వ్యాప్తి చెందాలని ఆకాంక్షిద్దాం. విద్యా రథచక్ర వీరుడుకి వందనం! అభివందనం!!

**ముల్కల కుమార్**
( సూర్య దిన పత్రికకు ప్రత్యేకం)



---

## అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### - ఉద్యోగ విరమణ పొందిన సిడిపిఓ కు సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ రంగంలో అత్యుత్తమ సేవలు అందించినప్పుడే ప్రజల్లో గుర్తింపు వస్తుందని, అప్పుడే వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఐసిడిఎస్ కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు సిడిపిఓగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన చింతపల్లి శ్రీమతిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సన్మానించారు. నగరంలోని పద్మనాయక మినీ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ వేడుకకు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖలో సిడిపిఓగా విధులు నిర్వహించిన శ్రీమతి మహిళలతో మమేకమై విధుల పట్ల అంకితభావంతో పనిచేశారని అన్నారు. ముఖ్యంగా శుక్రవారం సభలకు ఎక్కువమంది



మహిళలను ఆహ్వానించి వారిలో చైతన్యం నింపారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనివార్యమని, వారు కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

## జిల్లాలో గ్రీనరీ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని రోడ్లకు ఇరు వైపులా ఎత్తైన మొక్కలు నాటి గ్రీనరీ పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వన మహోత్సవం కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమం క్రింద జిల్లాలో గ్రీనరీ పెంచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 7 రోజులలో జిల్లా వ్యాప్తంగా ఉన్న రోడ్లకు ఇరు వైపులా 40 వేల వరకు ఎత్తయిన మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు.మొక్కల సంరక్షణ కోసం సహాయ కర్ర, టీ గార్డ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలకు రెగ్యులర్ గా నీటి సరఫరా జరిగేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు ఎండి పోతే వెంటనే రిప్లేస్ చేయాలని అన్నారు. మొక్కల సంరక్షణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా అటవీ అధికారి శివయ్య, డిపిఓ వీర బుచ్చయ్య , ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కమాన్ పూర్ గడ్డపై గులాబీ సత్తా చాటాలి

## - అమలు గాని హామీలిచ్చి కాంగ్రెస్ నాయకులు మోసం చేసారు

## -బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేసిన తాటికొండ శంకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సమావేశం శనివారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తు చేశారు, సిద్దిపల్లె గ్రామంలో ఒర్రె (వాగు)తో పొలాలకు రాకపోకలు లేక, రైతులు ఇబ్బంది పడుతున్న తిరును అప్పుడున్న బిఆర్ఎస్ ప్రభుత్వం, అధికారంలో బిసి బిడ్డ పుట్ట మధు గారి దృష్టికి తీసుకెళ్లగా వాగు పై కల్వర్ట్ కట్టించి రైతులు సాఫీగా వెళ్ళివచ్చేలా ఇబ్బందులను తొలగించిన ఘనత పుట్ట మధు దేనని గుర్తు చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే రోడ్లు కావచ్చు, భవనాలు కావచ్చు, కమ్యూనిటీ హాల్స్ కావచ్చు, తన తల్లి పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో సిద్దిపల్లె లో కావచ్చు, కమాన్ పూర్ మండలంలో, మంథని నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్



అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఇస్తామన్నా 6 గ్యారంటీ లు రెండు సంవత్సరాలు కావస్తున్నా 6 గ్యారంటీ అమలు చేసింది లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి కుంటుపడి పోయిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయాలని, కాంగ్రెస్ నాయకులు అమలు గాని 6 గ్యారంటీలు ఇచ్చి, 420 హామీలు ఇచ్చి మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్, కమాన్ పూర్ మండల మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ గుర్రం లక్ష్మీ మల్లు, కమాన్ పూర్ మాజీ వైస్ ఎంపీపీలు ఉప్పరి శ్రీనివాస్, కొట్టె భూమయ్య, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ ఉప సర్పంచులు జాబు సతీష్, పోలుదాసరి సాయి కుమార్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుందారపు సత్యం, దండే కిషన్, చిగురు భూమయ్య, కొయ్యడ రవి, ఎద్దు రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు పల్లె నారాయణ, జాబు శ్రీనివాస్, బొద్దుపల్లి సతీష్, ఆకుల కుమార్, ఎరుకల సంబయ్య, తోడేటి రవి, ఆకనపల్లి సుధాకర్, ఎలాబోయిన రాంమూర్తి, రెడ్డి రాజానర్సు, తోట రాజ్ కుమార్, బొద్దుపల్లి సదయ్య, సుంచు రవి, కుందారపు మహేష్, మాటేటి వెంకటేశం, తాటికొండ హరీష్, మాటేటి కుమార్, నామని రాజలింగం, నామని స్వామి, ఎలివాక మల్లయ్య లు పాల్గొన్నారు

## ఓటరు లిస్ట్‌ను సవరించాలని ఎంపిడిఓ కు ఫిర్యాదు

### - తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఓటర్ లిస్ట్ ను సవరించాలని శనివారం ఎంపీడీవో బద్రి శైలజ రాణి కి తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఫిర్యాదు చేశారు. ఓటరు లిస్ట్‌లో వార్డ్ వారీగా సరిగ్గా పేరు లేవని ఆమె తెలిపారు. వార్డు వారి గా పేర్లు సరి చేయాలని ఆమె కోరారు. మృతి చెందిన వారిని తొలగించాలని ఆమె కోరారు.

## ఓటర్ జాబితా పై సమీక్ష

### - ఎంపిడివో శ్రీధర్

**సూర్య, వీణవంక**



ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇటీవల తయారు చేసిన ఓటర్ జాబితా ప్రక్రియలో ఏమైనా అవకతకలు ఉన్నట్లయితే సరిచేసుకోవడానికి వీలుగా ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు తెలుపుట గురించి అన్ని జాతీయ రాజకీయ పార్టీలతో శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపిడివో శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద భజన సంకీర్తనలు

**సూర్య, చొప్పదండి**



వినాయక నవరాత్రోత్సవాలు పురస్కరించుకొని చొప్పదండిలో దండె లింగన్న, పిట్టల రఘు అధ్వర్యంలో హనుమాన్ సాయి భజన మండలి వారు ప్రతిరోజు భజన సంకీర్తనలు, హనుమాన్ చాలీసా పారాయణం లు చేస్తున్నారు.ఇందులో బాగంగా శివశక్తి వినాయక మండపం, సంతోష్ నగర్ గణేష్ ని వద్ద భజన సంకీర్తనలు, హనుమాన్ చాలీసా పారాయణములు చేశారు.ఈ కార్యక్రమంలో దండె లింగన్న, దూస రాము, పిట్టల రఘు, పూదరి లస్మయ్య, నారాయణ, రాములు, మంచికట్ల మల్లేశం, విఠల్, కొక్కుల మునిందర్, దండె సత్యానందం, బత్తుల రవి, కొత్తపెల్లి శ్రీనివాస్, బ్రాహ్మణపెల్లి నాగరాజు, పిట్టల లచ్చన్న, గర్షకుర్తి కనుకయ్య, సేవా సమితి సభ్యులు దండె లావణ్య, జమున, దూస లావణ్య, పిట్టల పద్మావతి, దండె కావ్య, బొడిగె లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం గడపాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం గడపాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. సెంటినరీ కాలనీ జి.ఎం.కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉద్యోగ విరమణ పొందనున్న పర్చేస్ విభాగం డిజిఎం పి.డి.సుధాకర్, ఆర్.జి-3 జిఎం విభాగం జూనియర్ ఆఫీసర్ అడ్మినిస్ట్రేషన్ మిర్యాల రాజిరెడ్డి, అసిస్టెంట్ సూపరిండెంట్ డి.శ్రీనివాస వర్మ లను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు ఘనంగా శాలువాతో సన్మానించి జాపిక లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి రవికుమార్, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకటరమణ, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్టోటు జిఎంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాద్ రావు, విభాగాధిపతులు బి.వి.సత్యనారాయణ, బి.సుదర్శనం, కె.చంద్రశేఖర్, సి.జె.సురేఖ, నాగేశ్వరరావు, ఆర్.రాజేశ్వరి, మేఘన, తో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సును విజయవంతం చేయండి

### - ఐద్వ జిల్లా ప్రధాన కార్యదర్శి

### - రాష్ట్ర కమిటీ సభ్యురాలు వెల్గొండ పద్మ

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



ఐద్వ మహిళా సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ మొదటి వారం నుండి జగిత్యాల జిల్లా కేంద్రం లో, జిల్లా లోని అన్ని మండలాల్లో న్యాయ విజ్ఞాన సదస్సు లు నిర్వంచనున్నాము అని ఐద్వ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు వెల్గొండ పద్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు న్యాయ చట్టాల పై అవగాహనా లేకపోవడం వల్ల మానసికంగా ఆర్థికంగా ఎన్నో సామాన్య మధ్యతరగతి.కుటుంబాలు నష్టపోతున్నాయి. మన భారత దేశం లో ఎన్నో రక్షణ చట్టాలు ఉన్నప్పటికీ వాటిని సరిగా అమలు చేయక పోగా భారత పౌర హక్కులను కాలరస్తున్నారు. అధికార దుర్వినియోగం చేస్తూ మానవ హక్కుల ఉల్లంగన జరుగుతుంది. ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఇచ్చిన ప్రకారం నేరం చేయని ప్రజలు 90 శాతం జైళ్లలో మగ్గుతున్నారు అని తేల్చిస్తారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాము ఈ సదస్సు కు సీనియర్ న్యాయ వాదులు, మహిళా న్యాయ వాదులు, అధికారులు, డాక్టర్స్, ఈ కార్యక్రమానికి ముఖ్య మైన పాత్ర వహిస్తారు అని తెలియజేస్తున్నాము. బాధితులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజవంతం చేయాలని కోరారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఉద్యోగాలు ఇప్పిస్తామని జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ప్రస్తుతం జిల్లాలోని ఏ ప్రభుత్వ శాఖ పరిధిలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతులలో నియామకాలు జరగడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఒకవేళ వివిధ అవస రాలపై తాత్కాలిక ప్రాతిపదికన ఔట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ పద్ధతులలో నియామకాలు చేపడితే కలెక్టర్ ఆధ్వర్యంలో అర్హతలు పరిశీలించి, పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతులలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంతమంది దళారులు అమాయకుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమకు సమాచారం అందిందని, నియామక ప్రక్రియలో డబ్బుకు, సిఫార్సులకు ఎక్కడ ఆస్కారం ఉండదని, ప్రజలు ఎవరు అనవసరంగా దళారులను నమ్మి మోసపోవద్దని, అనవసరంగా డబ్బును కోల్పోవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.

## మోదీ మాతృమూర్తిపై దూషణలు

### - కాంగ్రెస్‌కు సంస్కారానికి నిదర్శనం : బీజేపీ

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్ మండల బీజేపీ అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ ప్రధాని మోదీ మాతృమూర్తిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ సభలో చేసిన అసభ్యకర వ్యాఖ్యలు కాంగ్రెస్ కుసంస్కారానికి నిదర్శనమని విమర్శించారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీ తల్లి పేదరికంలో నుంచి విలువలు నేర్పి, ఒక పేద తల్లి కుమారుడు దేశ ప్రధాని స్థాయికి ఎదిగారని, దాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతుందని తెలిపారు. రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, ఎల్లేటి చంద్రారెడ్డి, విలాసారం రామచంద్రం, మచ్చ బాలరాజు, పుల్లెల రాము, కాంతాల రాజు రెడ్డి, బద్దం అనంతరెడ్డి, గాదె వెంకన్న, పుల్లెల జగన్మోహన్, మునిగంటి లింగయ్య, హరీష్, సాయి గణేష్, దొగ్గల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీలకు విద్యార్థి ఎంపిక

**సూర్య, జమ్మికుంట రూరల్**



బోధన ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రారంభించిన ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్ భాగస్వామ్యంతో పాఠశాల స్థాయి మండల స్థాయి జిల్లా స్థాయిలో హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్స్ కండక్ట్ చేయడం జరుగుతుంది. దాంట్లో భాగంగా బుధవారం జమ్మికుంట మండల స్థాయిలో జరిగిన హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్ లో వంగ శ్రీమాన్ 9వ తరగతి జెడ్పిహెచ్ఎస్ కోరపల్లి పాఠశాల నుండి జిల్లా స్థాయిలో జరిగే హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్స్ కి సెలెక్ట్ కావడం జరిగింది. జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వంగ శ్రీమాన్ ను అభినందించారు.

## సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా శ్రీనివాస్, రాకేష్

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా రాపర్తి శ్రీనివాస్, కో కో ఆర్డినేటర్ గా బావు రాకేష్ లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మా పైన నమ్మకంతో మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, సాహెబ్ హుస్సేన్, సతీష్ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగి కి సన్మానం

**సూర్య కొత్తపల్లి**



రవాణా శాఖలో గత 30 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన గుంజపల్లి నత నియాన్ ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తడగొండ సత్యరాజ్ వర్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మోదుంపల్లి ప్రేమలత ,నేతలు కొంద్రె సంపత్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి..

## - బిజెపిమండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్

**సూర్య రామడుగు**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్‌లో పాల్గొన్న సభ వేదికపై నుంచి ప్రధాని మోదీ మాతృమూర్తిని దూషిస్తూఅసభ్యకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ కుసంస్కారానికి నిదర్శనమని బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ అన్నారు. ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ వ్యాఖ్యలను నిరసిస్తూ రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథి గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరై మాట్లాడుతూ ప్రధాని మోదీ తల్లి గురించి అసభ్యకర వ్యాఖ్యలు దూషణలతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాల స్థాయికి చేరుకుందన్నారు. ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న పనికిమాలిన రాజకీయాలను చూసి దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకునే



పరిస్థితి వచ్చిందన్నారు. మోడీ తల్లి పై రాహుల్ గాంధీ బీహార్లో నిర్వహించిన సభా వేదికగా ప్రధాని మోదీ తల్లిపై దూషణలు తలెత్తినందున ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ తల్లి పేదరికంలో నుంచి వచ్చిన విలువలు నేర్పారని అందువల్లే మోదీ ప్రధాని స్థాయికి చేరుకున్నారన్నారు. ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతు ఒదన్నారు. మోడీ తల్లిని దూషిస్తు కాంగ్రెస్ నేతలు చేసిన అసభ్యకర భాషను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రామకిషన్, మాజీ మండల అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూరెళ్ళ శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యక్షులు కారు పాకల అంజిబాబు, కళ్లెం శివ, వేముల్ల కుమార్, గుంట అశోక్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, బీజేవైఎం మండల అధ్యక్షులు దురిశెట్టి రమేష్, ఐటీ సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల రాజు, ఓబీసీ మోర్చా వద్దూరి రాజేందర్, గీత సెల్ మండల అధ్యక్షుడు అనుపురం శంకర్ గౌడ్, బూత్ అధ్యక్షులు కదారి శ్రీనివాస్, ఉత్తం కనకరాజు, దయ్యాల వీరమల్లు, నాయకులు మల్లేశం,పోచయ్య, ముత్త శ్రీనివాస్, ఈరల్ల కుమార్, సముద్రాల రవి, జిట్ట వేణి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



## మానేరు వాగులో.. బర్రెలు కోల్పోయిన పాడి రైతు కుటుంబం విల విల...

### - కలెక్టర్ సార్ ఆదుకోవాలని వేడుకోలు

**సూర్య గంభీరావుపేట**

ఎగువ మానేరు వాగులో రెండు బర్రెలు కోల్పోయిన పాడి రైతు కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన పాడి రైతు బాల ఎల్లయ్య ది నిరుపేద కుటుంబం. ప్రభుత్వం అందించిన డబల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్నారు. వ్యవసాయ భూమి లేకపోవడంతో జీవనోపాధి కొరకు బంధువుల దగ్గర అప్పుచేసి రూ. 3 లక్షలతో మూడు బర్రెలు కొనుగోలు చేశాడు. భారీ వర్షాలతో ఎగువ మానేరు ఉప్పొంగి వరద ప్రవాహానికి, మేతకు తీసుకువెళ్లిన ఒక బర్రె కొట్టుకుపోయింది. మరొక బర్రె నీటిలో మృతి చెందింది. జిల్లా కలెక్టర్ సార్ స్పందించి జీవనోపాధికై ఆర్థిక సహాయం చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని పాడి రైతు బాల ఎల్లయ్య కోరారు.



## పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

### - టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్

**సూర్య ధర్మపురి:**

ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులుమంజూరు చేస్తూ పీఆర్సిని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ కోరారు. టీఆర్టీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ధర్మపురి మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పీఆర్సి నివేదికను తెప్పించుకొని 51 శాతం ఫిట్మెంటితో పీఆర్సిని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న ఐదు డిఏ లను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 317 జీవో వల్ల బాధపడుతున్న ఉపాధ్యాయ, ఉద్యోగులను వారికి తమ సొంత జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వాలని అన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు వారికి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలలను సందర్శించి పాఠశాలలో ఉన్న అనేక సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గజ భీమ్ కార్ గోవర్ధన్, రాష్ట్ర కన్వీనర్ దాసరి భీమన్న, ధర్మపురి మండల శాఖ అధ్యక్షుడు బండారి సతీష్, ప్రధాన కార్యదర్శి మెరుగు రమేష్, సభ్యులు వొజ్జల మహేష్, సాధు శ్రీకాంత్, నితిన్, అన్వర్ ఖాన్, భూమరెడ్డి, రాజేష్, ఈశ్వరుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షుడిగా గసికంటి కుమార్

**సూర్య చొప్పదండి**



టీపీసీసీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు గా,చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన ఉద్యమ కవి,సింగర్గా (మావూరాల ఎల్లమ్మ ఫేమ్) గసికంటి కుమార్ నియామకం అయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సేన అధ్యక్షులు చక్రాల రఘు చేతుల మీదుగా టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడు గోనెల సమ్మన్న ఆధ్వర్యంలో నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా గసికంటి కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్నల కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుమ్మడి జలపతి, కోశాధికారి తాటిపెల్లి జంపన్న, ఉపాధ్యక్షులు గాజుల రాజ్కుమార్ ,సంయుక్త కార్యదర్శి మొలుగూరిమధు, ప్రచార కార్యదర్శి దరిపెల్లి మురళి, జమ్మికుంట మండల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పొట్టాల శివ, కళాకారులు పాల్గొన్నారు.

## ఆర్నకొండలో విద్యుత్ అధికారుల పొలం బాట

**సూర్య చొప్పదండి**



విద్యుత్ అధికారులు శని వారం చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో పొలం బాట కార్యక్రమం చేపట్టారు.డి ఈ ఉపేందర్,ఏ డి ఈ సత్యనారాయణ, ఏ ఈలు విద్యాసాగర్, శంకర్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా పొలం దగ్గర జరిగే కరెంటు ప్రమాదాల పై అవగాహన కల్పించారు.అలాగే మోటార్ల వద్ద కేపాసిటర్లు బిగించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించి అందరు కేపాసిటర్లు పెట్టుకోవాలని సూచించారు.ఎలాంటి విద్యుత్ సమస్య ఉన్న తమ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు సత్తా చాటాలి

**సూర్య కొత్తపల్లి**



బీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు కలిసికట్టుగా ఉండి పెద్ద ఎత్తున సత్తా చాటాలని కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు చంద్రమౌళి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలు సత్తా చాటాల్సిన సమయం ఆసన్నమైనది అని ప్రతి ఒక్క బీసీ యువకుడు ఎన్నికలలో పోటీచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పాల్గొన్నారు.

## హాస్టల్ లను తనిఖీ చేసిన ఎంపీడీవో రాజేశ్వరి

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హాస్టల్ లను ఎంపీడీవో రాజేశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గదిలోకి వెళ్లి పరిశుభ్రత వంటలు సరిగా చేస్తున్నారా లేదా మెనూ ప్రకారం వంటలు వండుతున్నారా అని వంట సిబ్బందిని ప్రశ్నించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆడెపు మనోజ్ కుమార్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్(ఈఅండ్ఎం) గా తిరుమలరావు నియామకం

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈఅండ్ఎం) గా మొకల్ల తిరుమలరావు ను నియమిస్తూ సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ ఉత్తర్వులను జారీ చేశారు. డైరెక్టర్ (ఈఅండ్ఎం) గా విధులు నిర్వహిస్తున్న డి.సత్యనారాయణరావు ఈ నెల 31వ తేదీన పదవీ విరమణ పొందనున్నారు. దీంతో ఈ పోస్ట్ కు ఈ నెల 29 నిర్వహించిన ఇంటర్వ్యూలో మొకల్ల తిరుమలరావు నియమితులయ్యారు.

## గిరిజన యువతీ యువకులకు ఉద్యోగాల కోసం శిక్షణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా లోని నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు స్వామి రామానంద తీర్థ రూరల్ సంస్థ వారు ఉద్యోగాల కోసం శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బి కామ్ పాస్ అయినవారికి అకౌంట్స్ అసిస్టెంట్స్ కు, ఇంటర్ పాస్ అయిన వారికి కంప్యూటర్ హార్డ్ వేర్ అసిస్టెంట్ కు, 10 వ తరగతి పాస్ అయిన వారికి ఆటో మొబైల్ టూ వీలర్ సర్వీసింగ్, సోలార్ సిస్టం ఇన్స్టలేషన్ సర్వీసింగ్ లో 105 రోజులు శిక్షణ ఇస్తారని వివరించారు. 15 సంవత్సరాల వయసు నుండి 30 సంవత్సరాల లోపు గల గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆసక్తి గల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, రేషన్ కార్డు పూర్తి వివరాల తో కూడిన దరఖాస్తు తో సెప్టెంబర్ 1 రోజు యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జలాల్ పూర్ లోని స్వామి రామానంద తీర్థ రూరల్ సంస్థలో జరుగు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

## మోదీ మాతృమూర్తిపై దూషణలు

### - కాంగ్రెస్ కుసంస్కారానికి నిదర్శనం : బీజేపీ

**సూర్య కరీంనగర్**



బీహార్ సభలో ప్రధాని మోదీ మాతృమూర్తిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన అసభ్యకర వ్యాఖ్యలు కాంగ్రెస్ కుసంస్కారానికి నిదర్శనమని బీజేపీ కొత్తపల్లి రూరల్ మండల అధ్యక్షుడు కుంట తిరుపతి అన్నారు. వెంటనే రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీ తల్లి పేదరికంలో విలువలు నేర్పి, ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై కొనసాగుతున్నారని, దాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతుందని పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో కదార్ల రతన్ కుమార్, కోమటిరెడ్డి అంజన్ కుమార్, సోమినేని కరుణాకర్, బోనాల నరేష్, బైరెడ్డి వంశీ, ఇల్లెందుల ఆనంద్, కట్ల శ్రీనివాస్, బోయిన మహేష్, మెరుగు మల్లేశం, రాచకొండ అనిల్, విలాసగరం రామచంద్రం, మల్లెం నాగరాజు, బోనాల అంజన్న తదితరులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## వినాయకుని మండపంలో మహిళల కుంకుమార్చన

**సూర్య హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలంలో ని రాంపూర్ కొత్త దయా నగర్ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి మండపంలో కుంకుమార్చన నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి గణపతి సన్నిధిలో కుంకుమార్చనలో పాల్గొన్నారు. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పురోహితులు చేరాల హరికృష్ణ ఈ కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారసులదే

## - సీనియర్ సివిల్ జడ్జ్ వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ

**సూర్య,రాయికల్**

తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి వారసులే తీసుకోవాలని జగిత్యాల జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ అన్నారు. జగిత్యాల జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని నివేదిత వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధాశ్రమాల్లో వయోవృద్ధుల న్యాయ సేవా కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు.ప్రభుత్వ చట్టాలపై,వయోవృద్ధుల సంరక్షణ పథకాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని మౌలిక వసతులను పరిశీలించి సలహాలు అందించి వృద్ధుల సమస్యలను అడిగి తెలుసుకొని పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సివిల్ లా ప్రకారం నిరశ్రాయులైన మీకు ఆశ్రయం కల్పించేందుకు న్యాయ సలహాలు అందించేందుకు అనాధాశ్రమంలో వృద్ధుల న్యాయ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. వారానికి ఒకసారి లాయర్లు వృద్ధాశ్రమాన్ని



సందర్శిస్తారని తమ సమస్యలు వివరిస్తే మీ తరఫున న్యాయపోరాటం చేస్తారని తెలిపారు. మీ సమస్యలకు వారధిగా అడ్వకేట్ ను కేటాయించమని సంబంధిత న్యాయవాదికి సమస్యలను తెలుపాలన్నారు.తల్లిదండ్రులను పోషించే బాధ్యత పిల్లలదే అని బాధ్యతను నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవడం పిల్లల యొక్క నైతిక,చట్టపరమైన బాధ్యత అని న్యాయస్థానాలు, ప్రభుత్వ అధికారులకు మీ సమస్యలను తెలుపాలన్నారు. తల్లిదండ్రులకు ఆస్తులున్నా లేకున్నా పిల్లలే వారిని పోషించాలని,ఆస్తులను పిల్లలకు రాయడం తప్పనని పేర్కొన్నారు. తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు, అవసరమైతే జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని తెలిపారు.ఉమ్మడి కుటుంబ వ్యవస్థే వృద్ధులకు రక్షణ అని పెద్దలను వృద్ధాశ్రమాల్లో చేర్పించడం సరికాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వయోవృద్ధుల సంరక్షణ చట్టాలున్నాయని తల్లిదండ్రుల పేరట ఉన్న ఆస్తిని వారసులు తీసుకొని సంరక్షణలో నిర్లక్ష్యం చేస్తే స్థానిక తహసిల్దార్,ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తే సంరక్షణ ఖర్చులతో పాటు వారసుల వద్ద నుండి ఆస్తిని తిరిగి తీసుకునే హక్కు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రెండో వ తరగతి న్యాయమూర్తులు గంప కరుణాకర్,ఏజిపి ఓం ప్రకాష్,లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ చంద్ర మోహన్,పి.సతీష్,విజయ్ కృష్ణ,ఏ పి పి బిట్ల నర్సయ్య,ప్యానల్ అడ్వకేట్ గోనె భూమేశ్వర్ పారిపెల్లి లక్ష్మీనారాయణ,పిఎల్ వి గంగరాజాం, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**సూర్య -మానకొండూర్ :**

బీహార్ పర్యటనలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మానకొండూర్ లో బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి



ఆధ్వర్యంలో బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై బైఠాయి ధర్నా చేశారు.రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు కందిరాజు రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని తల్లి స్వర్గస్తురాలైన ఆమెపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు చర్య అన్నారు. వెంటనే రాహుల్ గాంధీ ప్రధాని మోడీకి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామాలలో కాంగ్రెస్ నేతలను తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 20 నెలలు అయినప్పటికీ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని వారు ఆరోపించారు రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీకే ప్రజలు పట్టం కడతారని ఆయన జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అప్పని తిరుపతి, మియాపురం లక్ష్మణా చారి,కత్తి ప్రభాకర్ గౌడ్,సొన్నాకుల శ్రీనివాస్,మార్కొండ రమేష్ పటేల్,ఆరెపల్లి సునంద్ కుమార్,ఆరెల్లి శ్రీహరి,గాడిచెర్ల భూమయ్య,ప్రదీప్,కొంద్ర సురేష్,మీసా రమణయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌర హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

### - తహసీల్దార్ నవీన్ కుమార్

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.నవీన్ కుమార్ ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదరభావంతో మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వేణుగోపాల్, నాయబ్ తహశీల్దార్ వి. శ్రీనివాస్,ఆర్ ఐ ఎండీ. రహీమ్ అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఆయిల్ పామ్ తోటలను పరిశీలించిన అధికారులు

**సూర్య గొల్లపల్లి**

గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలోని ఆయిల్ పామ్ తోటలను జగిత్యాల జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జి. శ్యాంప్రసాద్, ఉద్యాన అధికారి



కె. స్వాతి, లోహియా కంపెనీ జిల్లా మేనేజర్ విజయ్ భరత్ పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం 30 నెలల వయసున్న ఆయిల్ పామ్ తోటల్లో పూత తీసివేయకుండా ఉంచుకోవాలని, త్వరలో ఆ తోటలలో పరాగ సంపర్కం కోసం పురుగులను విడుదల చేస్తామని తెలిపారు. చెట్ల పాదులలో ఎలాంటి గడ్డి మందులు పిచికారీ చేయవద్దని, మట్టలు కోయవద్దని సూచించారు. అలా చేసినచో మగ పూత ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు . ప్రతి 3 నెలలకు ఒకసారి సిఫార్సు చేసిన ఎరవులు యూరియా 650 గ్రాములు, సూపర్ ఫాస్ఫేట్ 937 గ్రాములు, పొటాష్ 500 గ్రాములు, మెగ్నీషియం సల్ఫేట్ 250 గ్రాములు, బోరాన్ 100 గ్రాములు ప్రతి 6 నెలలకు మొక్క మొదలు నుండి 3 %టవవ్% దూరం లో వేసుకోవాలి అని సూచించారు.కొత్తగా ఆయిల్ పామ్ వేసే రైతులకు మొక్కలు 90% సబ్సిడీ పై రూ.20/- కె అందజేస్తున్నామని, ఎకరానికి సంవత్సరానికి రూ. 4200/- చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు అందజేస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్, ఒక పాసుపోర్టు సైజు ఫోటో సంబంధిత జగిత్యాల్ ఉద్యాన కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరు అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికార్లు అనిల్, రాజేష్, కంపెనీ క్షేత్ర సిబ్బంది సంజీవ్, రైతు ఎల్లాల రాంగోపాల్ రెడ్డి ఇతర రైతులు పాల్గొన్నారు.

## మందమర్రి లో పర్యటించిన పలువురు జిఎంలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా లో జీఎంలు సాయిబాబా(పి అండ్ పి), సూర్యనారాయణ రాజు(ఓసీపీలు), రఘురామారెడ్డి (అండర్ గ్రౌండ్స్),



రవి(ఏంఎస్) లు పర్యటించారు. కెకె ఓసీపీ ప్రాజెక్ట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓబీ కాంట్రాక్టర్ పని చేయకపోవడం వలన డిపార్ట్మెంట్ వారి ద్వారా ఓబీ తీయడానికి ఎక్విప్మెంట్, మ్యాన్ పవర్ అధ్యయనం చేయడం కొరకు రావడం జరిగింది అన్నారు. దీనికి సంబంధించి ఒక్క యూనిట్ అనగా, ఒక్క షోవెల్, నాలుగు డంపర్ ల తో కొత్త కాంట్రాక్ట్ వచ్చే వరకు డిపార్ట్మెంట్ వారి ద్వారా ఓబీ, బొగ్గు తీయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, గని మేనేజర్ రామరాజు, ప్రాజెక్ట్ ఇంజనీర్ వెంకట వంశీధర్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం

**సూర్య, చొప్పదండి**

రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తి పై శుక్రవారం బీహార్ లో జరిగిన ఒక



సభలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా చొప్పదండి పట్టణ బీజేపీ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధాని మోదీ తల్లి గురించి అసభ్యకర వ్యాఖ్యలు , దూషణలతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాల స్థాయికి చేరుకుందన్నారు. ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న పనికిమాలిన రాజకీయాలను చూసి దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి నెలకొందన్నారు.రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, జిల్లా కౌన్సల్ మెంబర్ గుండేటి శివ శంకర్, పట్టణ నాయకులు జిట్టా కుమార్,తడూరి రామకృష్ణ,అనుమాండ్ల కోటేష్,వడ్లూరి సుధాకర్ ,గంగారాం, రాజేందర్, కళ్యాణ్,ఆదిత్య,రాకేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సూపరింటెండెంట్ జమిలోద్దీన్ సేవలు గణనీయం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలోని రక్షణ విభాగంలో డిప్యూటీ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహించిన జమిలోద్దీన్ ఉద్యోగ విరమణ పొందుతున్న



సందర్భంగా జిఎం కార్యాలయం నందు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగ విరమణ పొందిన జమిలోద్దీన్ ని శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. సింగరేణిలో వివిధ హోదాలలో 37 సంవత్సరాలు విధులు నిర్వహించి అందరి మన్ననలను పొంది సంస్థకు సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందడం గొప్ప విషయమని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు అన్నారు. వారి ఉద్యోగ విరమణ అనంతరం వారి యొక్క శేష జీవితం అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, సివిల్ డీజీఎం ధనుంజయ, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, ప్రోగ్రామర్ అశ్విని, జీఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ మహేందర్, జీఎం ఆఫీస్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రతి ఉద్యోగికి తన ఉద్యోగ నిర్వహణలో పదవీ విరమణ సహజం అని, కానీ ఆ ఉద్యోగ ధర్మంలో ప్రజల మన్ననలను



పొందడం అత్యంత ముఖ్యం అని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో జగిత్యాల జిల్లా సెర్ప్ డిపియం దేశ్ పాండే. విజయలక్ష్మి పదవీ విరమణ సన్మాన మహిత్సవ కార్యక్రమంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పేదరిక నిర్ములన సంస్థ లో గత 24సంవత్సరాలు గా వివిధ హొదాల్లో విదులు నిర్వహించి పేదల తో మమేకమై చక్కటి విధులు నిర్వహించి మంచి మన్ననలు పొందిన విజయలక్ష్మి కి అభినందనలు తెలియజేయడం జరిగింది. అదనపు సి.ఇ. ఓ నరేష్ మాట్లాడుతు సెర్ప్ లో మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేసినరాని విజయలక్ష్మి సేవలు ఎనలేనివని అన్నారు.డి. పి. ఓ. మదన్ మోహన్ మాట్లాడుతు ఉద్యోగ ధర్మంలో పదవీ విరామణ తప్పనిసరి అని వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సెర్ప్ ఏపిడి సునీత మాట్లాడుతు సెర్ప్ ఐకేపీ లో పేదలతో పనిచేస్తు, పేదరిక నిర్ములన కార్యక్రమం లో చరయకుగా పాల్గొని ఎన్నో కార్యక్రమాలను విజయవంతం చేసి మంచి మన్ననలను పొంది,24 సంవత్సరాలు వివిధ హొదాల్లో పని చేసి పదవులకు వన్నె తెచ్చినరాని కొనియాడారు.తర్వాత విజయభారతిని శాలువా, జ్ఞాపీకలతో ఘనంగా సన్మానించడం జరిగింది.జిల్లా డి. ఆర్. డి. ఓ రఘువరణ్,డిపిఓ మధుసూదన్, జిల్లా పరిషత్ ఆధనపు అధికారి నరేష్,ఎపిడీ సునీత, జిల్లా డి.పి యం లు రమేష్,నారాయణ, నాగేశ్వర్ రావు, శ్రీనిధి ఆర్. యం. రామ్ నారాయణ, సెర్ప్ జాక్ యూనియన్ అధ్యక్షులు చక్రవర్తి, దాస్, మరియా, మొహాన్, తిరుపతి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, మెదక్, ములుగు జిల్లా ల నుండి సెర్ప్ అధికారులు, జగిత్యాల జిల్లా ఏపీఎం లు, సి. సి.లు, యం.సి. సి. లు, స్త్రీనిది సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, స్వచ్ఛ భారత్ సిబ్బంది, జాబ్స్ వింగ్ సిబ్బంది,జిల్లా సమాఖ్య సిబ్బంది, మండల సమాఖ్య సిబ్బంది, వి.ఓ. ఏ లు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం, ప్రత్యేక పూజలో పాల్గొన్న వెలిచాల రాజేందర్ రావు

సూర్య కరీంనగర్

కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద తిలక్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుని వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించి భక్తులకు భోజనం వడ్డించారు. అనంతరం సవరన్ స్ట్రీట్, కిసాన్ నగర్, అంబేద్కర్ నగర్ వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. అలాగే మార్కెట్ సమీపంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, సమస్యలు వచ్చినప్పుడు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కిసాన్ నగర్ పర్యటనలో రోడ్డు సమస్యలు పరిష్కరిస్తానని ప్రజలకు భరోసా కల్పించారు. ఆయా కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్ సరిల్ల ప్రసాద్, సరిల్ల రతన్ రాజు, వైద్యుల అంజన్ కుమార్, నడిపెల్లి అశోక్ రావు, తాండ్ర శంకర్, చిందం శ్రీనివాస్, గందె కల్పన, భాస్కర్



నాయక్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బట్టు వరప్రసాద్, అనంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెబీస్ వ్యాదితో బాలుని మృతి

సూర్య బీర్పూర్



బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన ఇంద్రాల రక్షిత్ (4) రెబీస్ వ్యాదితో శనివారం మృతి చెందాడు. బాబుకు రెండు నెలల క్రితం ఇంటి దగ్గర కుక్క కరవడం వల్ల బయపడి డ్రైనేజీలో పడ్డాడు. బాబు తల్లి దండ్రులు బాబు గాయానికి చికిత్స చేపించి ఇంటికి తీసుకొచ్చారు. కానీ ఒక రెండు రోజుల నుండి బాబులో రేబిస్ వ్యాధి లక్షణాలు కనిపించగా జగిత్యాల హాస్పటల్‌లో చూపించిన తగ్గడం లేదని నిన్న హైదరాబాద్ తీసుకెళ్ళమని వైద్యులు సూచించాగా హైదరాబాద్ వెళు న్నప్పుడు బాబు మధ్యలోనే సీరియస్ గా ఉన్నాడని మార్గం మధ్యలో సిద్దిపేట సివిల్ హాస్పిటల్ లో చికిత్స చేపిస్తుండగా బాబు మరణించాడు. ప్రస్తుతం బాబు మృతదేహం సిద్దిపేట సివిల్ హాస్పటల్ లోనే ఉన్నది.

# ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

## - కమాన్ పూర్ ఎంఈఓ విజయ్ కుమార్

సూర్య, సెంటినరీ కాలనీ



ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని కమాన్ పూర్ మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ అన్నారు. కమాన్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సంటి నంబయ్య ఉద్యోగ విరమణ పొందగా పాఠశాల ఆవరణలో ఘనంగా శాలువాతో సన్మానించారు. రొంపికుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ పరిమళ దేవి పదవీ విరమణ పొందగా స్కూల్ సిబ్బంది, గ్రామస్థులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, సతీష్, రజనీ వందన, రజిత కుమారి, భరత్ కుమార్ శంకర్, మల్లేశ్వరరావు రమేష్, కలిక్, రేణుక,విజయ, శ్రీనివాసరావు, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# కొండపాకలో పౌరహక్కుల దినోత్సవం

సూర్య, వీణవంక



వీణవంక మండలం కొండపాక గ్రామంలోని దళిత కాలనీలో మండల తహాశీల్దార్ ఆదేశానుసారం అన్ని శాఖల అధికారుల సమక్షంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు దళితులతో మాట్లాడుతూ దేవాలయాల్లో ప్రవేశ నిరాకరణ, హెూటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి, దళితుల పై దౌర్జన్యాలు, కులం పేరుతో దూషించినట్లయితే తెలపాలని కోరారు. వారు పై అంశాలలో ఏ ఒక్క సమస్యపై ఇబ్బంది జరుగలేదని దళితులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి, ఎఎస్ఐ వెంకట రెడ్డి, పంచాయితీ కార్యదర్శి హాజరయ్యారు. మిగతా శాఖల అధికారులు గైర్హాజరయ్యారు.

# హుజురాబాద్ టిపిఓ పై ముఖ్యమంత్రికి ఫిర్యాదు

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సిఎస్ కు ఫిర్యాదు చేసినట్లు ఏఐఎస్బి రాష్ట్ర కన్వీనింగ్ కమిటి మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ డిపిఓ ఇంటి పర్మిషన్ల విషయంలో నిబంధనలు పాటించడం లేదని చాలా మంది నిబంధనల విరుద్ధంగా హుజురాబాద్ పట్టణంలో నిర్మాణాలు చేస్తున్నప్పటికి ఆమె పట్టించుకోవడం లేదని అన్నారు. ఆమె పై చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు, కలెక్టర్ కు, సిడిఎంఏ కు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం అని అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అధికారులు జేబులు నింపుకుంటున్నారని అన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తూతు మంత్రంగా చర్యలు తీసుకున్నట్లుగా చేస్తూ అక్రమ నిర్మాణాలు జరుగుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరపి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ రమేష్ పై పెట్టిన తప్పుడు అట్రాసిటీ కేసును తొలగించాలి

## - డిఎస్పీ రఘు చందర్ ను కోరిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ

సూర్య జగిత్యాల



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ పెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) యూనియన్ జగిత్యాల జిల్లా సభ్యుడు కురుమ రమేష్ పై ఇటీవల రవాణా శాఖ ఉద్యోగి ఇచ్చిన తప్పుడు, ఉద్దేశ పూర్వక ఎస్సి/ఎస్టీ అట్రాసిటీ కేసు ఫిర్యాదుపై విచారణ జర్పించవలసిందిగా కోరుతూ శనివారం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో సభ్యులు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్‌ను కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా డిఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ జిల్లా ఫెడరేషన్ తరపున ఇచ్చిన వినతి పత్రం మేరకు కేసుపై నిస్పక్షపాత విచారణ జరిపి తగు చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్ వెంట టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ద్యావర సంజీవరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేన్నేని రవీందర్ రావు తోపాటు ఫెడరేషన్ సభ్యులు ఉన్నారు.



# కమాన్‌పూర్ ఏఎంసీ చైర్మన్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

సూర్య, సెంటినరీ కాలనీ

కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు పై బిఆర్ఎస్ నాయకులు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ కొట్టే ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. వైనాల రాజు తన మానసిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆయన మాట్లాడే భాష వ్యవహరించే తీరు దానికి అర్థం పడుతుందని మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే ఆయనను హైదరాబాద్ లోని ఎర్రగడ్డ ఆసుపత్రికి తరలించాలని కోరారు. మండలంలో అలజడి, అల్లర్లు జరగకుండా శాంతిని నెలకొల్పే విధంగా ఆయన పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిటిషన్ లో కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పలువురు జీఎంలు బదిలీలు

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పలువురు జీఎంలను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేశారు. జీఎంలు ఆర్జీ రీజియన్ క్వాలిటీ విభాగంలో పనిచేస్తున్న డెబ్బులాల్ బైద్య ను నైని ఏరియాకు, నైనీ ఏరియా లో పనిచేస్తున్న సుజోయ్ మజుండెర్ ను ఆర్జీ రీజియన్ క్వాలిటీ విభాగానికి, కార్పొరేట్ ఎస్టేట్స్ లో పనిచేస్తున్న నలజాల రాధాకృష్ణ ను మందమర్రి డివిజన్ కు, ఎజిఎం మణుగూరు పీకే ఓసీపీ లో పనిచేస్తున్న తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ను కార్పొరేట్ హెచ్ఓడి(ఎస్టేట్స్) కి బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా జిఎం(కో-ఆర్డినేషన్)గా పనిచేస్తున్న ఎస్.డి.ఎం.సుభాని ఈ నెల 31వ తేదిన పదవీ విరమణ పొందుతున్న దృష్ట్యా మార్కెటింగ్ హెచ్ఓడి గా పనిచేస్తున్న తాడెబోయిన శ్రీనివాస్ కు జిఎం(కో-ఆర్డినేషన్) గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేశారు.

# సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా ముక్కెర సతీష్ కుమార్

సూర్య - మానకొండూర్ :



యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన ముక్కెర సతీష్ కుమార్ నియమితుల య్యారు.నాపై నమ్మకముంచి జిల్లా కోఆర్డినేటర్‌గా నియమించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి,మానకొండూరు శాసనస భ్యులు డా.కవ్వంపెల్లి సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజీద్ ఖాన్, రాష్ట్ర సెక్రటరీ ఉమ్మేత్తుల శ్యాంసుందర్, లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నా నియమకానికి సహకరించిన మానకొండూరు మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, జిల్లా జనరల్ సెక్రెటరీ తాళ్లపల్లి సంపత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్రీనువాస్, తాళ్ల పెల్లి శ్రీకాంత్, అరవింద్, సిద్దార్థ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# భీమేశ్వర ఆలయ పనుల కాంట్రాక్టర్ ను తొలగించాలి

## - బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్

సూర్య, వేములవాడ



భీమేశ్వర ఆలయంలో అన్యమతస్తులచే పనులు చేయిస్తున్న కాంట్రాక్టర్ నుతొలగించాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ అన్నారు. బీజేపీ అధ్వర్యంలో శనివారం దేవస్థానం ఈవో రమాదేవికి లిఖితపూర్వకంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ భీమేశ్వరాలయం అభివృద్ధిలో భాగంగా అన్య మతస్తులు చెప్పులు వేసుకుని గుడి లోపట పనులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూన్నామన్నారు. వెంటనే సదరు కాంట్రాక్టర్ ను తొలగించి, వేరే కాంట్రాక్టర్ను నియమించి పనులు ప్రారంభించాలని తెలియజేశారు. భీమేశ్వరాలయం మాదిరిగానే రాజన్న ఆలయం కూడా డెవలప్మెంట్లో భాగంగా దర్శనాలు నిలిపివేయకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ బంధువులు, బిజెపి నాయకులు, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రతినిధులతో ఎంపిడివో సమావేశం

సూర్య, సెంటినరీ కాలనీ

రామగిరి మండలం లో మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపిడివో బద్రి శైలజ రాణి సమావేశం నిర్వహించారు. మండలంలోని పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, వార్డుల విభజన, సెన్సిటివ్ మరియు హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో సూపరిండెంట్ ఉమేష్, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రోడ్డ బాపు, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు మోలుమూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నేతలు

**సూర్య, జమ్మికుంట**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పైన బీహార్ లో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ అసభ్యకర వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా శనివారం జమ్మికుంట గాంధీ చౌరస్తా లో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు, ఈసందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ ప్రతిపక్ష నేతగా ఉండి, బీహార్ లో దొంగ ఓట్లు అంటూ ఓ దొంగ యాత్ర చేపడుతున్నారని, ఆ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి స్వర్గీయ హీరాబెన్ పై అసభ్యకర, అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలు దేశ మాతృమూర్తులందరిని బాధించాయని, వెంటనే రాహుల్ గాంధీ ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దేశంలోని మహిళలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, పదకొండు సంవత్సరాల మోడీ సుపరిపాలన చూస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని, మోడీ ప్రభుత్వం పై చిన్న తప్పును చూపలేని అయోమయంలో రాహుల్ గాంధీ దేశంపై, మోడీ తల్లి పై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు, రాజకీయం చేయడం రాకపోతే, రాహుల్ గాంధీ ఇప్పటికైనా వారసత్వ రాజకీయాల నుంచి తప్పుకొని యువతకు అవకాశాలు కల్పించాలని కోరారు ఈకార్యక్రమంలో రాజేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, పల్లపు రవి, బచ్చు శివన్న, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, గిరవేన విజేందర్, పత్తి జనార్ధన్ రెడ్డి, బూరుగుపల్లి రాము, ఆకుల పోచయ్య, శ్రీవర్ధి అఖిల్, కొమ్ము అశోక్, యాంసాని సమ్మయ్య, అప్పాల రవిందర్, కురిమిల్ల అశోక్, గట్టు రాకేశ్, ఆవాంచ వెంకటేష్, మ్యాదరి శంకర్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## లోన్ ఇప్పిస్తా......అంటూ మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**సూర్య, గంగాధర**

లోన్ ఇప్పిస్తా...అంటూ మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు గంగాధర ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు. వివరాల ప్రకారం గంగాధర మండలం పత్తికుంటపల్లి గ్రామానికి చెందిన గంగాధర అంజయ్య వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు అతడు ఇల్లు నిర్మించుకోవడం కోసమని రుద్రాక్ష మల్లయ్య కడపల రాజమల్లయను డబ్బుల అవసరమని అడగగా మధురనగర్ గ్రామానికి చెందిన దోమల రమేష్ లోన్లు ఇస్తాడని తెలుపగా అతనిని సంప్రదించగా 15 లక్షల రూపాయల లోన్ ఇప్పిస్తానని చెప్పి అంజయ్య వద్ద నుండి 60 వేల రూపాయల ప్రాసెసింగ్ ఫీజు తీసుకున్నాడని సమాచారం అందించదన్నారు. అతడు లోన్ ఇప్పించకుండా మోసం చేసినట్లు, అని మరి కొంతమంది కూడా లోన్ కోసమని దాదాపు రెండు లక్షల రూపాయలు ఇచ్చినారని సమాచారం మేరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

### ఓటరు జాబితా పైనా అన్ని పార్టీల నాయకులకు అవగాహన

**సూర్య, ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఓటర్ జాబితా పైన అన్ని పార్టీల నేతలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఎంపిడిఓ మహమ్మద్ సలీం ఓటర్ జాబితా మరియు పోలింగ్ స్టేషన్ ల గురించి నాయకులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల స్పెషల్ ఆఫీసర్ నారాయణ అన్ని పార్టీల నాయకులు,సీనియర్ సహాయకులు లక్ష్మయ్య ,సిబ్బంది పాల్గొన్నారు.

### తిథి భోజన్ ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం

**సూర్య, ఇబ్రహీంపట్నం**

మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కోమటి కొండాపూర్ విద్యార్థులకు నేడు మధ్యాహ్న భోజనంలో తిథి భోజన్ కార్యక్రమం ద్వారా పౌష్టికాహారం అందించారు.పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలు రాణి తమ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమంలో భాగంగా 60 మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి మాట్లాడుతూ, "కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లో వేర్వేరు పేర్లతో అమలవుతుందని, గ్రామ ప్రజలు తమ పుట్టినరోజులు, పెళ్లిరోజులు, ఇతర శుభదినాల్లో పాఠశాలకు కూరగాయలు, సీజనల్ పండ్లు, స్వీట్స్, పెరుగు అందించవచ్చని" తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, విశాల్, నర్మద, రాణి తదితరులు పాల్గొన్నారు.

### వరదల్లో కొట్టుకపోయిన మృతదేహం లభ్యం

**సూర్య, కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలో. హౌసింగ్ బోర్డ్ కాలనీలో. న్యాయవాది రఘు 60) అనే అనే వ్యక్తి మృతి చెందాడు మృతుని వివరాలు ఇంకా తెలియ రాలేదు . భారీ వర్షాల దాటికి అతడు కొట్టుకొచ్చి మృతి చెందినట్లు సమాచారం స్థానికుల కథనం ప్రకారం మతిస్థిమితం లేదని ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. . మృతదేహాన్ని అక్కడి నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతయానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## ఎవరో అన్న మాటలను రాహుల్ గాంధీకి ఆపాదిస్తారా

**- బిహార్ ఎన్నికలలో లబ్ధి పొందడం కోసమే బీజేపీ చీప్ పాలిటిక్స్**

**- రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం చేయడంపై సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపాటు**

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ బిజెపి నేతలపై సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి దాన్ని బిజెపి రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందని మండిపడ్డారు. కరీంనగర్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను బీజేపీ దగ్ధం చేయటం పైన ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. బీహార్ లోని పాట్నాలో రాహుల్ గాంధీ అధికార ఓటు యాత్ర లో ఎవరో కొందరు అనుచిత వ్యాఖ్యలు చేస్తే రాహుల్ గాంధీ చేసినట్లు ఎలా ఆపాదిస్తారని ఆయన ప్రశ్నించారు. బీహార్ ఎన్నికల్లో లబ్ది పొందడం కోసమే సెంటిమెంటుని రగిల్చి ప్రజల్లో సానుభూతి పొందాలని.. మోడీ తల్లి పేరు వాడుకుంటున్నారని ఆయన అన్నారు..బీహార్లో మోడీ తల్లి పై కామెంట్ చేసిన వారిపై కేసు కూడా నమోదు అయ్యిందని ఈ విషయం తెలిసి కూడా కరీంనగర్లో బీజేపీ రాద్ధాంతం చేయటం దారుణమన్నారు.. మోదీ తల్లి ని బీజేపీ నే అవమానిస్తోందని, దేశ వ్యాప్తంగా ప్రజలకు తెలియజెప్పి.. బీజేపీనే చులకన అవుతోందని అన్నారు.

## నిధులు స్వాహా చేసిన వారిపై చర్యలు తీసుకోండి...

**సూర్య, మల్యాల**

మల్యాల మండలం గొర్రెగుండం గ్రామంలో 2022లో అప్పటి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మశాన వాటిక డంపింగ్ యార్డ్ పనులను చేపట్టింది. ఈ పనులను ఇదే గ్రామానికి చెందిన గుర్రం శేఖర్ గౌడ్ అనే కాంట్రాక్టర్ నిర్మాణ పనులను పూర్తి చేశారు. కాగా ఈ పనులకు సంబంధించిన నిధులు మంజూరు కాగా గ్రామ మాజీ సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ కార్యదర్శి కారోబార్ గంగాధర్ లు మరో ఇద్దరు మహిళల పేరుతో మొత్తం ఐదు లక్షల 30000 గత మూడేళ్ల క్రితం డబ్బులు డ్రా చేసుకొని తమ సొంతానికి వాడుకున్నారని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఎస్ఐ లకు కాంట్రాక్టర్ శేఖర్ గౌడ్ ఫిర్యాదు చేశారు.. తమ స్వంతానికి ఐదు లక్షల ముప్పై వేల రూపాయలు వాడుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## బిపిఎం ఇంట్లో చోరీ

**సూర్య, మాక్లూర్**

బిపిఎం ఇంట్లో చోరీ జరిగిన ఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండలంలోని మామిడిపల్లి గ్రామ బిపిఎం నరేంద్ర శుక్రవారం నిజామాబాద్ పోస్ట్ కార్యాలయం నుండి 8 లక్షలు పింఛన్ పంచడానికి తీసుకొని రాగా గుర్తు తెలియని వ్యక్తి నేను బిపిఎంను ఒక్క రాత్రికి తన ఇంట్లో ఆశ్రయం కల్పించాలని కోరగా ఆశ్రయం కల్పించాడు.అట్టి గుర్తు తెలియని వ్యక్తి రాత్రికి రాత్రే డబ్బులతో ఉడాయించగా శనివారం బిపిఎం నరేంద్ర ఠాణాలో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

**- బిఎన్ రావు ఫౌండేషన్**

**సూర్య, మల్యాల**



మల్యాల మండల కేంద్రంలో బి.ఎన్. రావుఫౌండేషన్ ఆధ్వర్యంలోశనివారం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను బి.ఎన్ రావు ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో15 మంది మహిళలకురూ..30 వేల పెట్టి కుట్టు మిషన్ శిక్షణనిర్వహిస్తున్నామని అన్నారుఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని అన్నారుఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

### విఘ్నేశ్వర మండపంలో అన్నదానం

**సూర్య, పెగడపల్లి**



పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో గద్దెవాడ గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీఆధ్వర్యంలో శ్రీ శారద అమిత్ సింగ్ దంపతులచే శనివారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుని మండపంలో పూజారి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సుంకే రవిశంకర్

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనపాటి సీతారాంరెడ్డి సతీమణి ఇదే గ్రామానికి చెందిన కొండ పరశురాం తండ్రి అలాగే వెంకట్రావు పల్లె గ్రామానికి చెందిన తోట లింగారెడ్డి మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా శనివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు..

## పసుపు పంట క్రయవిక్రయాలు ఎన్ సి డి ఎక్స్ నుండి తొలగించాలి

**- ఇబ్రహింపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాశీరెడ్డి బస్కర్ రెడ్డి**

**సూర్య, ఇబ్రహింపట్నం**



పసుపు పంట క్రయవిక్రయాలు ఎన్ సి డి ఎక్స్ నుండి తొలగించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాశీరెడ్డి బస్కర్ రెడ్డి అన్నారు. శనివారం మండలం లోని అమ్మకపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పసుపు పంట మార్కెట్ యార్డు లలో విక్రయాలు చేయగా అన్ లైన్ లోని ఎన్ సి డి ఎక్స్ లో కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో ఉన్న అన్ లైన్ ఎన్ డి ఎక్స్ ద్వారా క్రయ విక్రయాలలో మాయజంతో రైతులు, వ్యాపారులు తీవ్ర నష్టపోయే అవకాశం ఉందన్నారు. గత సీజన్ లో పసుపు పంట ఎన్ సి డి ఎక్స్ లో ఉండడం వల్ల చాలా వరకు అవకతవకలు బయట పడ్డాయని,అంతేకాక ట్రేడింగ్ ఉండడం వల్ల కార్పొరేట్ శక్తులు లాభపడి, రైతులు చాలా వరకు నష్ట పోవడం జరిగిందన్నారు.రైతులకు మంచిధర రాకుండా చేయడం జరిగిందని,ఇటీవల నిజామాబాద్ లోని గోదాములలో అధికారులు , కార్పొరేట్ వ్యాపారులు కుమ్మక్కు అయి దాదాపు 6 లక్షల బస్తాల వరకు నాసిరకం పసుపు పెట్టి మోసం చేసారని, నాణ్యమైన పసుపు పంటను అందించే రైతులకు మంచి గిట్టుబాటు ధర అందించి న్యాయం చేయాలని, సెబీ చర్యలు తీసుకుని పసుపు పంటను ఎన్ సి డి ఎక్స్ నుంచి తొలగించి రాబోయే సీజన్ లో రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.ఈ సమస్యను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్రం దృష్టికి తీసుకోని వెళ్లి తక్షణమే ఎన్ సి డి ఎక్స్ నుంచి పసుపు పంటను తొలగించే విధంగా చూడాలని రైతుల పక్షన బస్కర్ రెడ్డి డిమాండ్ చేసారు.ఈకార్యక్రమంలో రైతులు కానుగంటి శేఖర్,రెంజ మల్లేష్,చెక్కివ అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిగ్మా ఆసుపత్రిపై ఫిర్యాదు...

## - ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని కోరిన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ బాధ్యులు

**సూర్య జగిత్యాల**



ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్స పొందుతున్న పేషెంట్లనుండి డబ్బులు డిమాండ్ చేస్తూ, అనేక అక్రమాలకు పాల్పడుతున్న జగిత్యాల సిగ్మా ఆసుపత్రి పై చర్యలు తీసుకొని దానిని వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందించారు. శనివారం ఆసుత్రిపై ఫిర్యాదు చేసిన లేఖలో ఈ మధ్యనే సిగ్మా హాస్పిటల్‌లో రాయికల్ కు చెందిన బైరి లక్ష్మన్ హాస్పిటల్ యాజమాన్యం సిబ్బంది యొక్క నిర్లక్ష్యం వల్ల చనిపోయారని ఆరోపించారు. ఈ విషయానికి సంబంధించి బైరి లక్ష్మణ్ కుటుంబ సభ్యులు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో సభ్యులకు కలిశారని తెలిపారు.అందుకుగాను ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో సభ్యులు జగిత్యాల జిల్లా వైద్యాధికారి, జిల్లా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ అధికారి డా. ప్రమోద్‌ను కలిసి ఈ సంఘటనపై తగిన దర్యాప్తు జరిపించి, సిగ్మా ఆసుపత్రిపై తగిన చర్యలు తీసుకోవాలని,వారి కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని విన్నవించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో ఐలనేని శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం, నేషనల్ కన్వీనర్ జగదీష్, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ప్రభాకర్, జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పం చిన్నారెడ్డి, జగిత్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ ప్రకాష్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్, జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ సంగేపు ముత్తు, జగిత్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ తునికి రాజేష్, కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షులు నరేష్ పాల్గొన్నారని తెలిపారు.

## ఘనంగా పూజలందుకుంటున్న గణనాథుడు

**సూర్య రుద్రంగి**



గణేష్ నవరాత్రోత్స వాల్లో భాగంగా ప్రతిరోజు ఘనంగా మండపాల వద్ద గణనాధునికి పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్లో నెలకొల్పిన మట్టి గణనాథుడికి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపాధాయులు, విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరి నాథ్ రాజ్ మాట్లాడుతూ పర్యావరణంపై పిల్లలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గత 5 సంవత్సరాలుగా మట్టి గణనాథులను నెలకొల్పి పూజలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. సాయి నగర్ లో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద మహిళలు దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాలక్ష్మి వీధిలో నెలకొల్పిన వినాయకుని వద్ద నిర్వాహకులు 108 నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తిపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## గణిత, సైన్స్ క్విజ్ పోటీలో 10 విజేతలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండల స్థాయి గణిత, సైన్స్ క్విజ్ పోటీలు పెద్దపల్లి బాలికల



ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించారు. మండల విద్యాధికారి సురేందర్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన పోటీలో ప్రాథమికోన్నత స్థాయిలో 5గురు, ఉన్నత పాఠశాల స్థాయిలో 5గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రాథమికోన్నత స్థాయిలో అజయశ్రీ(పెద్దబొంకూర్),గణేష్ (యుపిఎస్, పెద్దపల్లి), సాత్విక్(ఎంపిహెచ్ఎస్, బొంపెల్లి), శివకేశవ(యుపిఎస్, గౌరెడ్డిపేట్), చైత్ర(బాలికల ఉన్నత పాఠశాల, పెద్దపల్లి) ఎంపికయ్యారు. అలాగే ఉన్నత పాఠశాల స్థాయిలో భువనశ్రీ (జడ్పీహెచ్ఎస్ బాలికలు, పెద్దపల్లి), అక్షర(జడ్పీహెచ్ఎస్, అప్పన్నపేట్), శ్రీరామ్(జడ్పీహెచ్ఎస్, బ్రాహ్మణపల్లి), దీప్తిప్రియ(ఎంపిహెచ్ఎస్, బొంపెల్లి), అతిక్ష(జడ్పీహెచ్ఎస్, నిట్టూర్) ఎంపికయ్యారు. ఎంపికైన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి లక్ష్మి, ఫోరం అధ్యక్షులు జి. మోహన్, జగదీశ్వర్ రెడ్డి, శంకరయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, భాస్కర్, రాజు, మహిజ, కరుణ శ్రీ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## కొండ సుజాతకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అవార్డు.

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త,గౌడ సంఘం మహిళా నాయకురాలు కొండ సుజాతకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అవార్డు కు ఎంపికయ్యారు.ఈ అవార్డును మాజీ మంత్రి,తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సమాజానికి, ముఖ్యంగా గౌడ సామాజిక వర్గానికి సుజాత చేసిన సేవలను కొనియాడారు.విద్య,మహిళా సాధికారత,సామాజిక కార్యక్రమాల్లో ఆమె కృషి అభినందనీయమన్నారు. గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమన్న మాట్లాడుతూ సుజాత వంటి మహిళా నాయకురాళ్లు సంఘంలో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ అవార్డు ఆమెకు మరింత స్ఫూర్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అవార్డు అందుకున్న కొండ సుజాత మాట్లాడుతూ తనకు ఈ గౌరవం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.గౌడ సంఘం,శ్రీనివాస్ గౌడ్, సోమన్నలకు కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా సమాజ సేవలో చురుకుగా పాల్గొంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక గౌడ సంఘం నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.సుజాతకు అవార్డు లభించడం పట్ల వారంతా హర్షం వ్యక్తం చేశారు.

## ఓటర్ జాబితాను సవరణ చేయాలని ఎంపీడీవో, తహసిల్దార్‌లకు బీఆర్ఎస్ నాయకుల వినతిపత్రం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రం లోని ఎంపీడీవో పూర్ణచంద్ర రావుకు తాహసిల్దార్ జగదీశ్వరరావులకు బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఎన్నికల జాబితాలో తప్పులు ఉన్నాయని ఓటర్లు ఒక వార్డు నుంచి మరో వార్డులో ఒక కుటుం బంలోని సభ్యులు ఒక్కొక్క వార్డులో లిస్టులో వచ్చాయన్నారు. ఓటర్ జాబితా తప్పులు ఉన్న ఓటర్లతో ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసి ఓటర్ జాబితాను సవరించాలని కోరారు. ఓటర్ జాబితాలో చనిపోయిన వాళ్ళ పేర్లు, గ్రామంలో లేని వాళ్ళ పేర్లు కూడా ఓటర్ జాబితాలో వచ్చాయని వాటన్నిటిపై ఎంపీడీవో, తాహసిల్దార్‌కి ఫిర్యాదు చేశామని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఓటర్ జాబితాను సరిచేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, నిదానపురం దేవయ్య, ఓడ్నాల శ్రీనివాస్ ,మాదాసి చందు, రవీందర్, రవి తదితరులు ఉన్నారు.

## గంగారం విద్యార్థుల ప్రభంజనం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పెద్దపల్లి జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ఎస్‌లో నిర్వహించిన మండల స్థాయి గణితం, సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో గంగారం జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థినిలు తమ ప్రతిభను చాటుకున్నారు.10వ తరగతి విద్యార్థిని ఎస్. శ్రీనిధి, 7వ తరగతి విద్యార్థిని ఎం. సహస్రి నులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి, సెప్టెంబర్ నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూజరి విక్రమ్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందిస్తూ, వారు జిల్లాస్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## రామారావు పల్లెలో పౌర హక్కుల దినోత్సవం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం రామారావు పల్లె గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి హాజరైన,చందుర్తి ఏఎస్ఐ ఆనందం మాట్లాడుతూ, సమాజంలో పౌర హక్కులకూ భంగం కలిగించొద్దని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపంమైన చర్యలుంటాయని హెచ్చరించారు. కుల, మత, వర్ణ భేదం, వివక్ష, అంటరానితనం రూపుమాపాలన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల్లాగా కలిసి మెలసి ఉండాలన్నారు. పౌరులకు ఉన్న హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. సమాజం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతీ ఒక్కరి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి డిప్యూటీ తహసీల్దార్, గిర్ధవర్ శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ అను దీప్తి,గ్రామ పంచాయతీ అధికారులు,గ్రామ ప్రజలు షెడ్యూల్ క్యాస్ట్ సంఘ సభ్యులు, గ్రామంలోని అన్ని పార్టీల కార్యకర్తలు,గ్రామ యువత, మహిళా సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితాపై పార్టీలతో సమావేశం

**సూర్య బోయినపల్లి**



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో శనివారం బోయినపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ భీమా జయ శిల కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ కోసం వార్డుల వారీగా ఓటర్ల ప్రకారంగా పోలింగ్ స్టేషన్ల వివరముల జాబితాలపై అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రచురించిన జాబితా అభ్యంతరములు స్వీకరణ ఓటర్ లిస్టులో మార్పులు చేర్పులు యధావిధిగా ఉన్నట్టు గుర్తించామని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి అన్ని పార్టీలకు చెందిన మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులతోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చందుర్థి మండల స్థాయి టీ. ఎల్. యం. మేళా

**సూర్య చందుర్తి**



చందుర్థి మండలలోని అన్ని ప్రాథమిక. ప్రాథమికోన్నత పాఠశాలల టీ ఎల్. యం మేళా నిర్వహణ జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అథిగా వచ్చిన మండల అభివృద్ధి అధికారి రాధ మేళా ను ప్రారంభించి అన్ని టీ ఎల్ల యం లను తిలకించి ఉపాధ్యాయులను అభినందించారు.ఈ మేళాలో తెలుగు గణితము ఆంగ్లము పరిసరాల విజ్నానం ఉపాధ్యాయులు తయారు చేసిన భోదనోపకరణాలు సుమారుగా రెండు వందలకు పైగా ప్రదర్శించారు ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి విద్యార్థులకు క్లిష్టమైన అంశాలను సులబంగా అర్థమయ్యే రీతిలో ఉపయోగపడతాయని మండల విద్యాధికారి అన్నారు ఈ ప్రదర్షణలో ప్రతి సబ్జెక్ట్ నుండి ఉత్తమమైన రెండు టీ ఎల్ యం లను ఎన్నిక చేసి జిల్లాస్థాయి మెళాకు పంపించనున్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వినయ్ కుమార్, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు దేవరాజ్, వినయ్, ఉమా, తిరుపతి, అటెండర్ జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక అన్నదానాలలో పాల్గొన్న మాజీ సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్, రాంనగర్, పన్నూరు గ్రామాలలో జరిగిన వినాయక అన్నదానాలలో పూజలలో శనివారం తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు పాల్గొన్నారు. రత్నాపూర్ పల్లె మీద, రాంనగర్ ప్రధాన రహదారిలో, పన్నూరు యాదవ సంఘం వినాయక మండపంలో జరిగిన వినాయక పూజలలో ఆమె పాల్గొన్నారు. ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, అందరిపై దేవుని కరుణ ఉండాలని కోరుకోవడం జరిగింది.

# చేయూత పెన్షన్ హామీ అమలు చేయాలి

**- వికలాంగుల పెన్షన్ 4000నుండి 6000పెంచాలి - సెప్టెంబర్ 05న మంద కృష్ణ మాదిగ రాక**
**- ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఇంచార్జి మంద రాజు**

**సూర్య గంగాధర**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ పెంచాలని ఏం ఆర్ పి ఎస్ జిల్లా ఇంచార్జి మంద రాజు డిమాండ్ చేశారు.గంగాధర మండలం కేంద్రం లోని ఓ ఫంక్షన్ హాలులో గంగాధర మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గంగాధర రవి అధ్యర్యం లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు హామీల మీద హామీలు ఇచ్చి తీరా అధికారంలో రాగానే వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తోం దని అన్నారు.అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు రూ 6000 అలాగే మిగితా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత,గీత బీడీ కార్మికుల పెన్షన్ 4000 పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దానిని నిలబెట్టుకోలేదని అన్నారు.ముఖ్యమంత్రి పదవి బోగం అనుభవిస్తున్నాడే తప్ప పెన్షన్ దారుల కష్టాల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. పెన్షన్‌లు పెంచకపోతే లక్షలాది మంది పెన్షన్ దారులు కాంగ్రెస్‌కు దూరం అవుతారని అన్నారు.పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 05 న గంగాధర్ బ్లాక్ ఆఫీస్ పరిధిలోచౌరస్తా కేంద్రంలో నియోజకవర్గ వి హెచ్పిఎస్ చేయూత పెన్షన్ దార్ల సన్నాక సదస్సు నిర్వహిస్తున్నామని ప్రతి గ్రామం నుండి పెన్షన్ దారులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సులో ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నా ఎస్రు జిల్లా ఇంచార్జ్ బెజ్జంకి అనిల్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ ఒకటి సిపిఎస్ ఉద్యోగులకు చీకటిదినం

**సూర్య గన్నేరువరం**





గన్నేరువరంబిసెప్టెంబర్ ఒకటి సిపిఎస్ ఉద్యోగులకు చీకటి దిన మని టీసిపిఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుప్పాల కృష్ణకుమార్ హన్మండ్ల భాస్కర్ అన్నారు. శనివారం గుండ్లపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ సిపిఎస్ విధానం ఉద్యోగులకు శాపంగా మారిం దని 2004 సెప్టెంబర్ ఒకటిన సిపిఎస్ విధానం అమలులోకి వచ్చిందని సెప్టెంబర్ ఒకటిని సిపిఎస్ ఉద్యోగులు చీకటి దినంగా పరిగణిస్తున్నారని అన్నారు. ప్రతి సిపిఎస్ ఉద్యోగి సెప్టెంబర్ ఒకటి న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపాలని అన్నారు. జిల్లా కేంద్రాలలో రాష్ట్రస్థా యిలో జరిగే నిరసన కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఎస్ విధానం రద్దు అయ్యే వరకు టిసిపిఎస్ఈఏ సిపిఎస్ ఉద్యోగుల పక్షాన ముందు వరుసలో ఉంటుందని అన్నారు. సంఘాలు శాఖలకు అతీతంగా సిపిఎస్ ఉద్యమం కొనసాగాలని అన్నారు.ఎన్నికలకు ముందు సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు.

## పలువురు అధికారులకు అభినందనలు తెలిపిన టీజేఏసీ

**సూర్య కరీంనగర్**



పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్‌గా పదవీ విరమణ పొందిన డా.టి. సుధాకర్, మహమ్మద్ యునెస్, ధర్మరాజులను టీజేఏసీ ఘనంగా అభినం దించింది. అలాగే డిప్యూటీ డైరెక్టర్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించిన లింగారెడ్డి, స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్‌లో పదోన్నతి పొందిన జోయల్‌ను సన్మా నించి శుభాకాంక్షలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన అధి కారులు శాఖకు విశిష్ట గుర్తింపు తెచ్చారని, కొత్త బాధ్యతలు స్వీకరించిన వారు కూడా అదే విధంగా ప్రతిష్టను పెంపొందిస్తారని అన్నారు. కార్యక్ర మంలో స్టేట్ ఆడిట్ డిప్యూటీ డైరెక్టర్ రాజ్ కుమార్, జేఏసీ కన్వీనర్ మడిపేల్లి కాళీచరణ్, గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి అరవింద్ రెడ్డి, టీఎన్జీవోలు జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, కేంద్ర సంఘ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాల్గవ తరగతి సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, నాయకులు గిరిధర్ రావు, కమలాకర్, హరిప్రియ, విజయలక్ష్మి, అభిషేక్ రెడ్డి, పోచయ్య, రాజిరెడ్డి, అల్లె శ్రీనివాస్, వంశీ, తిలక్, రాజేశ్వరరావు, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీరాం పూర్ మండల పరిషత్ అధికారి ఆరిఫ్ హుస్సేన్ సూచించారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామం లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనుల్లో భాగంగా గ్రామంలో రోడ్డుకు ఇరు వైపుల గల పిచ్చి మొక్కలను, ముళ్ళకంపలను తొలగించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్ర త్తల గురించి వివరించారు. ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న నిరంతర పారిశుద్ధ కార్యక్రమాలను గూర్చి పంచాయతీ కార్యదర్శి నీ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బందికి తగు సూచనలు, సల హాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి షాబుద్దీన్, గ్రామపంచాయతీ కారోబార్ విట్టం సంపత్, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సంఖ్య పెంచడమే లక్ష్యం

**- బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి**

**సూర్య తిమ్మాపూర్**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థుల సంఖ్య పెంచడమే ఆలోచగా ఉచిత సైకిల్‌ల పంపిణి కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లక్యంగా పెట్టుకున్నారని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి తెలిపారు. మోదీ కానుక పేరుతో ఇటీవల మండలంలోని పలు పాఠశాలల్లో ఎస్సీస్సి చదువుతున్న బాల,బాలికలకు అందించిన సైకిల్ లను శనివారం నుస్తులాపూర్ పాఠశాల లో చదువుతున్న వారి తల్లిదండ్రులకు అందించారు.సక్రమంగా పాఠశాలకు వచ్చే విదంగా తల్లిదండ్రులు సహ కరించాలని కోరారు. మంచిగా చదువుకొని అత్యధిక మార్కులు సాధించి తల్లిద్రండ్రులకు, గురువులకు, ఊరికి జిల్లా కు పేరు తీసుకురావడమే కేంద్ర మంత్రి బండి సంజయ్ కు పిల్లలిచ్చే రిటర్న్ గిఫ్ట్ అని పేర్కొన్నారు. పాఠశాల హెచ్ ఎం ఉప్పుల రవీందర్, స్థానిక బీజేపీ నాయకులు దుర్సెట్టి రమేష్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,వేల్పుల ఓదయ్య,బొడ్డు అశోక్, సిద్ద శ్రీనివాస్, నవీన్ చారి, శృజన్, ఆవుల రాజు, పాఠశాల బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ విజేత చికితకు సుల్తాన్ పూర్‌లో ఘన స్వాగతం

**సూర్య ఎలిగేడు**



కెనడా వేదికగా ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్షిప్ అండర్-21 మహిళా కాంపౌండ్ ఫైనల్‌లో కొరియాపై విజయం సాధించి వచ్చిన కుమారి తానిపర్తి చికితకు శనివారం సొంత గ్రామం సుల్తాన్ పూర్ లో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు ర్యాలీగా వెళ్లి ఘన స్వాగతం పలికారు. మన ఊరు బిడ్డ ప్రపంచ విజేతగా బంగారు పతకం సాధించు కొని వచ్చిందని గ్రామస్తులు ఆనందంతో ఆప్యాయంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఏ.నరేంద్ర చారి మాట్లాడుతూ తానిపర్తి చికిత సుల్తాన్ పూర్ గ్రామాన్ని ప్రపంచ స్థాయిలో నిలపడం మన దేశానికి గర్వ కారణమని చెప్పారు. ప్రపంచ స్థాయిలో బంగారు పతకం సాధించి సుల్తాన్ పూర్ గ్రామాన్ని ప్రపంచ పటంలో నిలిపిందని తెలిపారు. భవిష్యత్తులో ఒలంపిక్, ఏషియన్ స్థాయిలలలో గోల్డ్ మెడల్ సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రపంచ ఛాంపియన్ చికితను, ఆమె తల్లిదండ్రులను,ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు, కరీంనగర్ జిల్లా వెల్మ సంఘం కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## చట్టల పై ప్రతి ఒక్కరు అవగాహనా కల్గి ఉండాలి

**సూర్య ఎలిగేడు**



చట్టాల పై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని తహసీల్దార్ యాకన్నా అన్నారు. మండలం లోని నర్సాపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన సివిల్ రైట్స్ డేలో ఆయన పాల్గోని మాట్లాడారు. గ్రామం లో మౌలిక వసతుల కల్పనా పై అరా తీశారు. ఈ సమావేశం లో ఎంపీడీఓ భాస్కర్ రావు,ఎస్ సి వెల్ఫేర్ అధికారి అంజయ్య, ఆర్ ఐ చంద్ర శేఖర్, ఎఎస్ఐ రామచంద్రం, అంగన్వాడీ టీచర్లు, పోలీసు సిబ్బంది, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గణితం, సైన్స్ టాలెంట్ టెస్టులు

**సూర్య ఎలిగేడు**




స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో శనివారం మండలం లోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికొన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు గణితం, సైన్స్ టాలెంట్ టెస్ట్ లు నిర్వహించినట్లు మండల విద్యాధికారి అనసూరి నరేంద్ర చారి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం గంద్ర దేవేందర్ రావు లు తెలిపారు. ఈ మేరకు సత్య నారాయణ, బాలకృష్ణ,సాధన లు టాలెంట్ టెస్టులు నిర్వహించగా ప్రతిభ పోటీల పరీక్షల్లో ఎలిమెంటరీ స్థాయిలో అశ్విత్, విజ్ఞత,సాజియా, శివరాం,హర్షిత సెకండరి స్థాయిలో కీర్తన, సాయి చరణ్,అనురుద్, శ్రీలేఖ,నందిని లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనరని వారు పేర్కొన్నారు. వారి తో సి ఆర్ పి లక్ష్మి నారాయణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి గణితము అండ్ సైన్స్ టాలెంట్ టెస్ట్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మండల స్థాయి గణితము, సైన్స్ క్విజ్ క్లబ్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని మండల విద్యా ధికారి సిరిమల్లె మహేష్ తెలిపారు. ఈనెల 30 న డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఆదేశానుసారం శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మండల విద్యాధికారి మహేష్ ,స్కూల్ కాంప్లెక్స్ శ్రీరాంపూర్ హెచ్ఎం సునీత ల సమక్షంలో మండల్ లెవెల్ మ్యాథ్స్ (గణితము) అండ్ సైన్స్ క్విజ్ క్లబ్ టాలెంట్ టెస్ట్ నిర్వహించా మని, ఇందులో సెకండరీ లెవెల్ లో జిల్లా పరిషత్ పాఠశాలల నుండి కె.నిశాంత్ జడ్.పి.హెచ్.ఎస్ పెగడపల్లి, మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశా లల నుండి పి. సాయి శివాని మోడల్ స్కూల్ మల్యాల మొదటి స్థానం పొందడం జరిగిందన్నారు. ఎలిమెంటరీ స్థాయి నుండి జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల నుండి పి.సాత్విక్ జడ్పీహెచ్ఎస్ మల్యాల మరియు మోడల్ స్కూల్ కేజీబీవీ స్కూల్ నుండి పి. సాయి కృతిక టీజి ఎంఎస్ మల్యాల నుండి మొదటి స్థానాన్ని పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని బి. జయ ప్రకాష్ జెడ్పిహెచ్ఎస్ పెగడపల్లి, ఎం .సంతోష్ కుమార్ జడ్పిహెచ్ ఎస్ పెగడపల్లి మండల ఇన్చార్జిగా వ్యవహరించడం జరిగిందని తెలిపారు. ఇందులో ఎలిమెంటరీ మరియు సెకండరీ లెవెల్ లో మొదటి ఐదు స్థానా లు పొందినటు వంటి విద్యార్థులకు ఎంఈఓ ఎస్ మహేష్ మెరిట్ సర్టిఫికెట్లు అందిస్తూ పిల్లల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యా యినీ ఉపాధ్యాయులు, మ్యాథ్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇద్దరిపై బైండ్ ఓవర్

**సూర్య కరీంనగర్**




బొమ్మకల్ గ్రామ శివారులో రెండు రోజుల క్రితం అర్ధరాత్రి మద్యం తాగి రోడ్డుపై న్యూసెన్స్ చేస్తూ, దారిన వెళ్తున్న ప్రజలకు ఇబ్బందులు కలిగించిన ఇద్దరిని కరీంనగర్ రూరల్ పోలీసులు బైండ్ ఓవర్ చేశారు. ఆటో డ్రైవర్ వాంఖడే మోహన్ (25, దుర్గమ్మగడ్డ), ముక్కెర అర్జున్ (35, హుస్సేనిపుర) అనే ఇద్దరిని తహసీల్దార్ ముందు హాజరుపరచి, ఒక్కొక్కరు రూ.1 లక్షల స్వంత పూచీకత్తుపై బైండ్ ఓవర్ చేసినట్టు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ.నిరంజన్ రెడ్డి తెలిపారు.